సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 140, ఎడిటర్ : జె. భాస్కర్, గురువారం 18-06-2026 పేజీలు : 12 వెల : 2/-




పరిస్థితి అనుకూలంగా ఉండకపోవచ్చు...

## వరి సాగు తగ్గించండి



తుమ్మల నాగేశ్వరరావు

- ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందన్న తుమ్మల
- వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం మంచిదని సూచన
- ఎరువుల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

2లో

## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ.. కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు



- తెలంగాణ పరిధిలో ముంపు ప్రాంతాలను ఆదుకుంటామన్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ
- పీపీఏ రక్షణ హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్న హరీశ్ రావు
- ఇచ్చిన హామీ ఫైళ్లకే పరిమితం కాకుండా చూడాలని విన్నపం

2లో

## 'దొంగను పట్టుకునే బదులు బాధితుడి ఇంటికి తాళం వేస్తున్నారు'- టెలిగ్రామ్ బ్యాన్‌పై రాహుల్ గాంధీ



- లక్షలాది మంది విద్యార్థులు టెలిగ్రామ్‌లో చదువుకుంటున్నారన్న రాహుల్
- టెలిగ్రామ్ బ్యాన్ పేపర్ లీకేజీలకు పరిష్కారం ఎలా అవుతుందని ప్రశ్న
- టెలిగ్రామ్ బ్యాన్‌పై ప్రభుత్వ తీరును తప్పుబట్టిన రాహుల్ గాంధీ

2లో

## విద్యతోనే జీవితాల్లో మార్పు

తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు. విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రంలో 24 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే అందులో 27 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వారందరికి ఈ ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

2





- తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం తరగతి గదుల్లోనే ఉంది : సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- ఇక్కడ మంచి నాయకత్వ లక్షణాలు ఉంటాయన్న రేవంత్
- ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం
- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం
- విద్యారంగానికి రూ.27 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు వెల్లడి
- త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ
- కుల వివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామన్న సీఎం



## భారత్ ఆల్ టైమ్ రికార్డ్

- రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ. 1.78 లక్షల కోట్లు
- రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన భారత రక్షణ రంగంలో మరో చారిత్రాత్మక విజయం
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆల్ టైమ్ హైకి రక్షణ రంగ ఉత్పత్తుల విలువ ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదు

2లో

'డీల్ నాకు నచ్చకపోతే మళ్లీ బాంబులు వేస్తాం'-

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



ఇరాన్‌తో డీల్ తనకు నచ్చకపోయినా ఆ దేశం పద్ధతిగా ప్రవర్తించకపోయినా మళ్లీ బాంబులు వేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం పూర్తిగా ఖరారైందా అని మీడియా ప్రశ్నించగా అది తుది ఒప్పందం కాదని ట్రంప్ చెప్పారు. అది కేవలం ఒక ప్రాథమిక అవగాహనా ఒప్పందం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే

మిగతా 2లో

- ఇరాన్‌తో డీల్ తనకు నచ్చకపోయినా ఆ దేశం పద్ధతిగా ప్రవర్తించకపోయినా మళ్లీ బాంబులు వేస్తామన్న ట్రంప్
- ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం, తుది ఒప్పందం కాదని చెప్పిన ట్రంప్

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్
- తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమను జీవితాంతం గుర్తుంచుకుంటానని ట్వీట్
- నిరంజన్ ధైర్యం, ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు

2లో



## మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ: 'మోస్ట్ వాంటెడ్' మహిళా నేత శకుంతల

- రెండు దశాబ్దాలుగా కీలకంగా వ్యవహరించిన శకుంతల అలియాస్ పుష్ప
- కోల్‌కతా పోలీసుల ముందు తుపాకీ, తూటాలతో లొంగిపోయిన శకుంతల
- తుపాకి పట్టుకోవడం కంటే ప్రశాంతంగా జీవించడం మంచిదని వ్యాఖ్య

2లో



## భర్త మరణించినా భరణం బకాయిలు ఇవ్వాల్సిందే : హైకోర్టు తీర్పు

భర్త మరణాంతరం మనోవర్తి మొత్తాన్ని పెంచడం కుదరదు- బాంబే హైకోర్టు

మాజీ భర్త మరణించినప్పటికీ, అతడి ఆస్తి నుంచి మనోవర్తి బకాయిలను భార్య వసూలు చేసుకోవచ్చని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఆ మనోవర్తి మొత్తాన్ని పెంచమని డిమాండ్ చేయలేరని తేల్చిచెప్పింది. ఒకవేళ ఇందుకు అనుమతి ఇస్తే, అప్పుడు 'కోర్టుల్లోకి కేసుల వరదకు దారితీస్తుంది' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. మనోవర్తి మొత్తంతో న్యాయమైన పెంపును నిర్ణయించాలంటే, న్యాయస్థానం తప్పనిసరిగా భార్య అవసరాలను, భర్త

మిగతా 2లో



## దేశమంతా వర్షాల కొరత.. ఈ ఎడారి ప్రాంతంలో మాత్రం 96 శాతం అధిక వర్షపాతం!

- దేశంలో జూన్ 4-17 మధ్య 40 శాతం వర్షాభావం
- లడఖ్‌లో మాత్రం సాధారణం కంటే 96 శాతం అధిక వర్షపాతం
- 2.2 మి.మీ.కు బదులుగా 4.3 మి.మీ. వర్షం నమోదు
- పశ్చిమ అలజడుల ప్రభావంతో లడఖ్‌లో వర్షాలు
- హిమాలయ ప్రాంతాల్లో మారుతున్న వాతావరణ ధోరణులపై ఆందోళన

2లో



# విద్యతోనే జీవితాల్లో మార్పు

అంతకుముందు రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడికి హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో మొదటగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. వారితో ముచ్చటించారు.

**విద్యపై చేసేది పెట్టుబడి :** ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల మంది విద్యార్థులకు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ గొప్ప స్ఫూర్తినిస్తుందని విశ్వసిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో, రంగుల గోడల్లోనో లేదని తరగతి గదుల్లో మాత్రమే ఉందన్నారు. ఈరోజు విద్యపై చేసేది ఖర్చు కాదని భవిష్యత్ పెట్టుబడి అని పేర్కొన్నారు.

విద్యాశాఖపై ప్రజాప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై ఇప్పటికీ కొంతమంది తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయన్న సీఎం వాటిని తొలగించేందుకే టీపీఎస్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామన్న ఆయన విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని నొక్కి చెప్పారు.

“తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 27 లక్షల మంది విద్యార్థులకు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ గొప్ప స్ఫూర్తి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో, రంగుల గోడల్లోనో లేదు, తరగతి గదుల్లో మాత్రమే ఉంది. ఈరోజు విద్యపై చేసేది ఖర్చు కాదు, భవిష్యత్ పెట్టుబడి. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలి. ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు కూడా ప్రభుత్వ బడుల్లో చదివిన వారున్నారు“

**నామోషీ అనే ఆలోచన పోవాలి :** ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలను పైలెట్ ప్రాజెక్టు కింద మోడల్‌గా తీసుకుని తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా పునర్నించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామం తెలంగాణకే ఆదర్శం, స్ఫూర్తి అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని, విద్యార్థుల్లో మంచి నాయకత్వ లక్షణాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని, ఐఏఎస్, ఐపీఎస్, సీఎం అయినవాళ్లు కూడా ప్రభుత్వ బడుల్లో



చదివిన వారున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వర్గానికికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారని ధ్వజమెత్తారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే తాము ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్న ఆయన త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు.

ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే తనపై కొంత మంది విమర్శలు చేశారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామన్న ఆయన మెస్సీ డ్రగ్స్ ముఠా లీడర్ కాదు, ఆర్థిక నేరగాడు కాదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే నెల రోజులకే చిరిగేవన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని తెలిపారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్ల టెండర్లతో పిలిస్తే అందులో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అంటున్నారని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2 వేల కోట్ల స్కామ్ ఎలా సాధ్యమో చెప్పాలని అన్నారు. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని పునరుద్ఘాటించారు.

**వంటగదిలో పూరి చేసిన సీఎం :** టీపీఎస్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణంలో మొత్తం కలియతిరిగారు. ముందుగా కిచెన్‌లోకి వెళ్లారు. అక్కడి సిబ్బందితో కలిసి పూరీ చేశారు. అనంతరం అందరితో కలిసి ఫోటో దిగారు. తరగతి గదులను నిశితంగా పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించిన అన్ని వివరాలను క్షుణ్ణంగా తెలిపారు. టీపీఎస్‌ను కార్పొరేట్ స్కూల్ స్థాయిలో రూ.15 కోట్లతో ప్రభుత్వం నిర్మించింది. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, విద్యా కమిషన్ మాజీ ఛైర్మన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఇతరులు పాల్గొన్నారు.

కొత్త తరానికి సరికొత్త అవకాశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడూ చెప్తుంటారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యకు పెద్దపీట వేసి, ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దాలని చెప్తుంటారని, భావితరాల కోసం ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్న ఆయన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తామన్నారు. అత్యుత్తమ విద్య, వైద్యం నినాదంతో సీఎం ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు.

# భారత్ ఆల్ టైమ్ రికార్డ్

భారత రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆత్మ నిర్భర్ భారత్ పిలుపుతో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. అంటే ఆల్ టైమ్ రికార్డుగా చెప్పొచ్చు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15.6 శాతం ఎక్కువ. 2020-21 ఆర్థిక సంవత్సరంతో చూస్తే అంటే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 110 శాతం వృద్ధి నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం దేశీయంగా తయారీ ఒకప్పటితో పోలిస్తే విపరీతంగా పెరగడం, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం మరింత విస్తరించడం, రక్షణ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఈ భారీ వృద్ధికి దోహదపడింది. ఇవే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. భారత రక్షణ రంగం సాధించిన ఘనతపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి ప్రతి ఏటా సరికొత్త శిఖరాల్ని అధిరోహిస్తుందని వ్యాఖ్యానించారు. ‘2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ ఉత్పత్తి రూ. 1.78 లక్షల కోట్లకు చేరడం దేశ రక్షణ రంగ బలానికి నిదర్శనం.‘ అని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిరంతర విధానపరమైన మద్దతు, కొత్త ఆవిష్కరణలతో రానున్న రోజుల్లో రక్షణ రంగం మరింత వేగంగా దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి రక్షణ ఉత్పత్తిలో ప్రైవేట్ కంపెనీల పాత్ర మరింత పెరిగింది. మొత్తం రక్షణ రంగం ఉత్పత్తుల్లో 76 శాతం ప్రభుత్వ రంగ సంస్థల వాటానే. 24 శాతం వాటా ప్రైవేట్ రంగ కంపెనీలది. ఇక ఇందులో ప్రైవేట్ రంగ ఉత్పత్తి విలువ సుమారు రూ. 42 వేల కోట్లుగా ఉంది. గతేడాది 22 శాతంగా ఉన్న ఈ వాటా ఈసారి 24 శాతానికి చేరింది. దీంతో భారత రక్షణ రంగంలో ప్రైవేట్ కంపెనీల ప్రాధాన్యం పెరుగుతున్నట్లు సూచిస్తోంది.

**రికార్డు స్థాయికి రక్షణ ఎగుమతులు**

భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తితో పాటు ఎగుమతుల్లోనూ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రూ. 38,424 కోట్లకు చేరి జీవన కాల గరిష్ఠాల్ని నమోదు చేశాయి. భారతదేశంలో తయారైన ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతికతపై విదేశాల నమ్మకం పెరుగుతుందనేందుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.గత కొన్నేళ్లలో చూస్తే 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 43,746 కోట్లుగా ఉండగా అక్కడి నుంచి ప్రస్తుతం 4 రెట్లు పెరిగింది. 2020-21 లో రూ. 84,643 కోట్లుగా ఉండగా.. అక్కడితో డబుల్ అయింది. 2024-25 లో రూ. 1.54 లక్షల కోట్లు, 2025-26 లో రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది రక్షణ రంగం ఎదుగుదలను సూచిస్తోంది. భారత రక్షణ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. దేశీయ భద్రత మరింత బలోపేతం అవుతుంది. దేశీయంగా పరిశ్రమలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. అత్యాధునిక సైనిక సాంకేతికత మన దేశంలోనే అభివృద్ధి చెందుతుంది.

# ‘దొంగను పట్టుకునే బదులు బాధితుడి ఇంటికి తాళం వేస్తున్నారు‘- టెలిగ్రామ్ బ్యాన్‌పై రాహుల్ గాంధీ

ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ బ్యాన్‌పై ప్రభుత్వ తీరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. దొంగను పట్టుకునే బదులు బాధితుడి ఇంటికి తాళం వేయడం లాంటి కొత్త ట్రిక్ అని ఎద్దేవా చేశారు. అయితే, లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌లో చదువుకుంటున్నారని, ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీకేజీలకు పరిష్కారం ఎలా అవుతుందని ప్రశ్నించారు. దేశంలో పదేపదే పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న నిందితులపై చర్యలు తీసుకోవడంలో మోదీ యంత్రాంగం విఫలమైందన్నారు.అయితే, టెలిగ్రామ్‌పై బ్యాన్ అనేది లీకులు అరికట్టడానికి పకడ్బందీ పరిష్కారంకాదని, ఈ విషయం విద్యార్థులకు, లీకు చేసేవాళ్లకు కూడా తెలుసని రాహుల్ పేర్కొన్నారు. ఇక, తదుపరి బ్యాన్ వాట్సాప్‌పై ఉంటుందా? అని నిలదీశారు. ఈ నాటకాలు కట్టిపెట్టి విద్యార్థులపై కాకుండా, లీకేజీ మాఫియాపై దాడి చేయాలని ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సూచించారు. విద్యార్థుల ఆవేదనను వినకపోతే తమ హక్కులను ఎలా సాధించుకోవాలో దేశ యువతకు తెలుసని హెచ్చరించారు. ఎక్స్ వేదికగా రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

“పరీక్షలు నిర్వహించే రోజున విద్యార్థులను తనిఖీ చేస్తారు. కత్తెరలతో జేబులు కోసేస్తారు. మరోవైపు, ఎగ్జామ్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాలను వైమానిక దళం ద్వారా పంపిస్తారు. ప్రభుత్వం ఆడే ఈ నాటకాలకు అసలు కొదువే ఉండదు. కానీ ఈ సమస్యకు అసలు కారకులు ఎవరో వారి మీద మాత్రం ఒక్క దెబ్బ కూడా పడదు. ఎందుకంటే ప్రభుత్వం కళ్లెదుటే పేపర్ లీక్ మాఫియా విజృంభిస్తోంది. ఫలితంగా యువతతో రక్త కన్నీరు కార్పిస్తోంది. ఇప్పటికైనా ఈ నాటకాలు ఆపండి. విద్యార్థులపై కాదు, పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోండి.“

ఇదిలా ఉండగా, నీట్- యూజీ 2026 పునఃపరీక్షకు సంబంధించి మంగళవారం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్ వినియోగంపై తాత్కాలికంగా ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. పేపర్ లీక్ మోసాలకు పాల్పడే ముఠాలను అరికట్టడం, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకూడదనే ఉద్దేశంతో ఈ విషయాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. నీట్ రీ- ఎగ్జామ్ జూన్ 21న నిర్వహిస్తున్న తరుణంలో, జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొంది.

అయితే, దేశంలో ఈ మెసేజింగ్ యాప్‌పై విధించిన ఆంక్షలను టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ విమర్శించారు. ఈ మెసేజింగ్ యాప్‌పై తాత్కాలికంగా నిషేధం విధించడం ఒక పొరపాటని పేర్కొన్నారు. ఐటీ మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్‌పై నిషేధం విధించడం వల్ల పరీక్షా పత్రాలను లీక్ చేసిన వ్యక్తులకు కాకుండా, దేశంలోని 15 కోట్ల మందికి పైగా సాధారణ టెలిగ్రామ్ వినియోగదారులకు శిక్ష పడుతోందన్నారు. పైగా, ఈ నిషేధం దేనినీ ఆపలేదని వ్యాఖ్యానించారు. మరోవైపు, యాప్ నిషేధంపై టెలిగ్రామ్ మెసెంజర్ తీవ్రంగా విమర్శిస్తూ ఎక్స్‌లో ఓ పోస్టు చేసింది. టెలిగ్రామ్ బ్యాన్ చేయడాన్ని, దొంగతనాలను నివారించడానికి మాల్స్‌ను మూసివేయడం, ఒక డ్రైవర్ అతివేగంగా వెళ్తున్నాడని రోడ్లను మూసివేయడంతో పోల్చింది.(అయితే, ఈ నిషేధాన్ని టెలిగ్రామ్ సంస్థ దిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. తమకు 15 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తమ వినియోగదారులకు తీవ్ర అసౌకర్యం కలిగించవచ్చని టెలిగ్రామ్ తన పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఈ విషయంపై హైకోర్టు అత్యవసర విచారణ చేపట్టింది. నీట్-యూజీ 2026 పునఃపరీక్షకు ముందు టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గూగుల్ ఈ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. అలాగే, యాపిల్ యాప్‌స్టోర్ నుంచి తొలగించింది.

## మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ: ‘మోస్ట్ వాంటెడ్’ మహిళా నేత శకుంతల

ఆపరేషన్ కగార్ ప్రభావంతో మావోయిస్టు పార్టీలో సరెండర్ల పర్వం కొనసాగుతోంది. తాజాగా, రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ బలగాలకు తలనొప్పిగా మారిన మహిళా మావోయిస్టు నేత శకుంతల అలియాస్ పుష్ప లొంగిపోయారు. ఒక తుపాకీ, 40 రౌండ్ల తూటాలతో కోల్‌కతా పోలీసుల ముందు ఆమె సరెండర్ అయ్యారు. ఆమెపై ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిన సంగతి గమనార్హం. ఈ సందర్భంగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ అజయ్ నంద్ మాట్లాడుతూ, శకుంతల 2001లో చిన్న వయసులోనే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితురాలై సంస్థలో చేరినట్లు తెలిపారు. తొలుత సాంస్కృతిక విభాగంలో విప్లవ గీతాలు, ప్రచార కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీలతో చురుగ్గా పని చేశారు. తర్వాత పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (PLGA)లో కీలక నేతగా ఎదిగారు. దల్మా జోన్ జోనల్ కమిటీ సభ్యురాలిగా బీహార్-జార్ఖండ్-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో ఆమె పాత్ర ఉన్నట్లు వెల్లడించారు.సరెండర్ అనంతరం మీడియాతో మాట్లాడిన శకుంతల, “హింస వల్ల భవిష్యత్ లేదు” అంటూ అడవుల్లో ఇప్పటికీ సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తున్న మావోయిస్టులకు సందేశం ఇచ్చారు. “తుపాకీ పట్టుకోవడం కంటే ప్రశాంతంగా జీవించడం మంచిది.

హింసతో ఎలాంటి భవిష్యత్తు లేదు. అందరూ త్వరగా ఆయుధాలు వదిలి సమాజంలోకి వచ్చి కొత్త జీవితం ప్రారంభించాలి” అని పిలుపునిచ్చారు. శకుంతల సరెండర్‌తో జంగల్‌మహల్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు నెట్‌వర్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఆమెను చూసి మిగిలిన క్యాడర్లు కూడా లొంగి పోయే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ‘డీల్ నాకు నచ్చకపోతే మళ్లీ బాంబులు వేస్తాం‘-

# ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

క్రమంలో ఇరాన్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం చాలా శక్తిమంతమైందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ ఒప్పందం గురించి ఎవరికీ ఎక్కువగా తెలియదని, దాని వల్ల అంతర్జాతీయ మార్కెట్లు మాత్రం జోష్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా- ఇరాన్ ఒప్పందంలో భాగంగా పునర్నిర్మాణ నిధుల కింద టెహ్రాన్‌కు 300 బిలియన్ డాలర్లు సమకూర్చే అంశం ఉందని వస్తున్న వార్తలపై ట్రంప్ స్పష్టతనిచ్చారు. అవన్నీ అవాస్తవమని తేల్చి చెప్పారు. తాము ఇరాన్‌తో పెట్టుబడి పెట్టడం లేదని, ఆ దేశంతో ఒక్క పైసా కూడా వెచ్చించడం లేదని స్పష్టం చేశారు. అలాగే, ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టాలని గల్ఫ్ దేశాలనూ కోరడం లేదని తెలిపారు. ఒకవేళ ఈ విషయంపై ఇరాన్ ముందుకొస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అయితే, ఇరాన్ ధోరణి ఎలా ఉంటుందో ఒక అవగాహన వచ్చేవరకు కొంతకాలం పాటు ఆ దేశాలు అటువంటి పని చేయకపోవచ్చునని వ్యాఖ్యానించారు.

**అది ఇరాన్ తీరుపై ఆధారపడి ఉంటుంది!..**

మరోవైపు, ఇరాన్‌తో ఒప్పందం పూర్తయిందని, శుక్రవారం ఇరుపక్షాలు సంతకాలు చేయనున్నట్లు ట్రంప్ ఇదివరకే పేర్కొన్నారు. అయితే, ఈ అంశానికి సంబంధించి ఇరుపక్షాలు ఇప్పటికే ఒప్పందంపై డిజిటల్ సంతకాలు చేశాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ ఇటీవల తెలిపారు. సోమవారం ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు కీలక విషయాల గురించి ప్రస్తావించారు. ఇరాన్‌తో జరిగిన ఒప్పందానికి సంబంధించి ఏదైనా సడలింపులు ఉంటాయా అని ప్రశ్నించగా, అది ఇరాన్ తీరుపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. “ఇరానీయులు తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వలను తొలగించడానికి చర్యలు తీసుకున్నా, అణ్వాయుధాన్ని తయారుచేయబోమని స్పష్టం చేసినా, ఆంక్షల నుంచి ఉపశమనం ఉంటుంది“ అని జేడీ వాన్స్ ఉదహరించారు. మరోవైపు, ఇరాన్‌కు ఎలాంటి ఆర్థిక రాయితీలు ఇవ్వలేదని జేడీ వాన్స్ స్పష్టం చేశారు. ఒప్పందంపై సంతకాలు చేసిన తర్వాత ఇరాన్ ఆంక్షల నుంచి ఉపశమనం లభిస్తుందా, స్తంభింపజేసిన ఆస్తులను తిరిగి పొందే అవకాశం ఉందా? అని మీడియా ప్రశ్నించింది. దానికి సమాధానంగా, ‘డిజిటల్ ఒప్పందాలపై మాత్రమే సంతకాలు జరిగాయి, కానీ ఇంకా ఎలాంటి నిధులు విడుదల కాలేదు‘ అని జేడీ వాన్స్ పేర్కొన్నారు. అయితే, ఒప్పందంలోని నిబంధనలకు కట్టుబడి ఉంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తిరిగి కలిసిపోవడానికి ఇరాన్‌కు ఇదో మంచి అవకాశమని చెప్పారు.

**ఒప్పందపై ఇజ్రాయెల్ వైఖరి ఎలా ఉంది?..**

ఇక, అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన ఒప్పందానికి కట్టుబడి ఉండకూడదని, లెబనాన్‌లో సైన్యాన్ని కొనసాగించాలన్న ఇజ్రాయెల్ నిర్ణయం, ఒప్పందం అమలును క్లిష్టతరం చేస్తుందా అని మీడియా ప్రశ్నించింది. అయితే, ఆ ప్రాంతంలో శాశ్వత శాంతిని నెలకొల్పడంలో ఉన్న సవాళ్లను జేడీవాన్స్ అంగీకరించారు. ఈ ప్రాంతంలో కాల్పుల విరమణ కూడా కొన్నిసార్లు అస్తవ్యస్తంగా ఉంటుందని చెప్పారు. అది కాల్పులను ఉద్రిక్తం చేయడం లేదా తగ్గించడం, ఆపై అసలు కాల్పులే జరపకపోవడం వరకు వెళుతుందని తెలిపారు. మొత్తం మీద దాదాపు 3 నెలలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధానికి బ్రేక్ పడినట్లైంది. శుక్రవారం ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నాయి. అయితే, పశ్చిమాసియా సంక్షోభాన్ని ముగించే దశగా చర్చలు జరుగుతున్న తరుణంలో ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఒకవేళ ఇరాన్‌తో చర్చలు విఫలమైతే, గతంలో లాగే ఇరాన్ సైనిక స్థావరాలు, ఇంధన వనరులపై అమెరికా భారీ దాడులకు దిగే అవకాశం ఉందని ట్రంప్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయంగా చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిపించేందుకు, ఇరాన్‌ను లొంగదీసుకునే వ్యూహంలో భాగంగానే ట్రంప్ ఈ తరహా కఠిన వ్యాఖ్యలు చేస్తున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

## పరిస్థితి అనుకూలంగా ఉండకపోవచ్చు... వరి సాగు తగ్గించండి

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో వర్షాలు కాస్త తగ్గే సూచనలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును కాస్త తగ్గించి, మంచి లాభాలనిచ్చే ఆయిల్‌పామ్ వైపు దృష్టి పెట్టాలని రైతులను ఆయన కోరారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలతో ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం ప్రస్తుతానికి మంచి నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇక ఎరువుల కొరత గురించి రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90.22 లక్షల బస్తాల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్ వద్ద అత్యధికంగా 59.56 లక్షల బస్తాలు ఉండగా.. రిటైల్ షాపుల్లో 22.67 లక్షలు, సహకార సంఘాల్లో 5.56 లక్షలు, గోడౌన్లలో మరో 3.56 లక్షల బస్తాల స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

టెక్నాలజీని వాడుకుంటూ రైతులు సులభంగా ఎరువులు పొందేలా ప్రభుత్వం తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్‌కు కూడా మంచి స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు దీని ద్వారా 13.22 లక్షల బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే రైతులకు చేరిపోయాయని చెప్పారు. రైతుల ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ యాప్‌లో నిరంతరం మార్పులు చేస్తున్నామని, ఒకవేళ స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఉంటే వారి కోసం ప్రత్యేకంగా టోల్-ఫ్రీ నంబర్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించామని వెల్లడించారు.

## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ.. కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు

తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ‘పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ’ (ప్రాా) సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం.

రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరించి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చిన పవన్..** కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నేరుగా హనుమకొండలోని నిరంజన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ నిరంజన్ ప్రదర్శిస్తున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం తనను ఎంతగానో కదిలించిందని పవన్ పేర్కొన్నారు. “అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో నిరంజన్ అసాధారణ ధైర్యం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకం. అతని మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను“ అని పవన్ తన పోస్టులో వివరించారు.

**తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు..** ఈ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, తనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. “నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను“ అని ఆయన పేర్కొన్నారు.

## భర్త మరణించినా భరణం బకాయిలు ఇవ్వాల్సిందే : హైకోర్టు తీర్పు

వాస్తవ ఆర్థిక సామర్థ్యాన్ని సమతుల్యం చేయాలి అని హైకోర్టు పేర్కొంది. కానీ భర్త మరణించినప్పుడు ఇలా చేయడం కుదరదని మే నెలలో జస్టిస్ భారతి డాంగ్రే, జస్టిస్ మంజుషా దేశ్‌పాండేలతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. నరేన్ గోరెగావ్కర్ అనే వ్యక్తి భార్య అయిన 62 ఏళ్ల వర్ష (ప్రస్తుతం వితంతువు), ఒక ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలు చేసిన అప్పీల్‌పై ఈ బెంచ్ విచారణ జరిపింది. పిటిషన్‌లోని వివరాల ప్రకారం, నరేన్ గోరెగావ్కర్, వర్షలకు 1974లో వివాహం జరగగా, వారు 1977లో విడిపోయారు. వారికి పిల్లలు లేరు. కాగా నరేన్ 1980లో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశాడు. దీనితో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ, వర్షకు నెలకు రూ.6వేలు చొప్పున మనోవర్తి చెల్లించాలని నరేన్‌ను ఆదేశించింది. ఇదిలా సాగుతుండగా 2012 మార్చిలో నరేన్ మరణించాడు. దీనితో వర్ష ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. పేరుకుపోయిన మనోవర్తి బకాయిని ఇప్పించాలని, అలాగే పెరుగుతున్న జీవన వ్యయం, వైద్య ఖర్చులకు అనుగుణంగా మనోవర్తి మొత్తాన్ని పెంచాలని ఆమె కోరారు. అయితే 2023 ఫిబ్రవరిలో ఫ్యామిలీ కోర్టు ఆమెకు నరేన్ ఆస్తి నుంచి బకాయిలు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. కానీ మనోవర్తి మొత్తాన్ని పెంచాలన్న ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

## దేశమంతా వర్షాల కొరత.. ఈ ఎడారి ప్రాంతంలో మాత్రం 96 శాతం అధిక వర్షపాతం!

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ఆశించినంత వేగంగా ముందుకు సాగకపోవడంతో అనేక రాష్ట్రాలు వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నాయి. జూన్ 4 నుంచి 17 వరకు దేశంలో సాధారణం కంటే 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఇదే సమయంలో హిమాలయాల్లోని ఎడారి ప్రాంతం లడఖ్ మాత్రం భిన్నమైన పరిస్థితిని చవిచూసింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా గణాంకాల ప్రకారం లడఖ్‌లో 2.2 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా 4.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 96 శాతం ఎక్కువ. దేశవ్యాప్తంగా వర్షాల కొరత నెలకొన్న సమయంలో లడఖ్‌లో దాదాపు రెట్టింపు వర్షం కురవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు మహారాష్ట్ర, గుజరాత్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో వర్షాల లోటు 60 శాతం నుంచి దాదాపు 100 శాతం వరకు నమోదైంది. దేశవ్యాప్తంగా చూస్తే జూన్ 4 నుంచి 17 వరకు సాధారణంగా 65.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వాలి. కానీ ఈసారి కేవలం 39.7 మిల్లీమీటర్ల వర్షమే కురిసింది. వాతావరణ నిపుణుల ప్రకారం ఉత్తర భారతదేశం మీదుగా కదిలిన పశ్చిమ అలజడులు (Western Disturbances), పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన తేమ ప్రభావంతో లడఖ్‌లో వర్షాలు కురిశాయి. సాధారణంగా జూన్ నెలలో దేశంలోని చాలా ప్రాంతాలు నైరుతి రుతుపవనాలపై ఆధారపడతాయి. కానీ లడఖ్ వాతావరణం మాత్రం పశ్చిమ అలజడులు, అక్కడి భౌగోళిక పరిస్థితుల ప్రభావానికి ఎక్కువగా లోనవుతుంది.

# ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల

నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక సాయి బాబా ఫంక్షన్ హాల్ నందు,మానూర్ మండల పరిధిలోని శేల్గీర గ్రామానికి చెందిన ఆప్తులు శ్రీ హన్మా రెడ్డి గారి పదవీ విరమణ అభినందన సభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..."ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో ఏళ్ల పాటు ప్రజలకు, ప్రభుత్వానికి నమ్మకంగా సేవలు అందించి, ఎక్కడా మచ్చ లేకుండా పదవీ విరమణ చేయడం ఒక అదృష్టం. హన్మా రెడ్డి గారు తమ విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, తోటి ఉద్యోగులతో ఆయనకు ఉన్న అనుబంధం ఎందరికో ఆదర్శం." అని అన్నారు. రిటైర్మెంట్ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, సమాజానికి వారి అవసరం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత హన్మా రెడ్డి గారు తమ కుటుంబ సభ్యులతో, ఆప్తులతో ఆయురారోగ్యాలతో, ప్రశాంతమైన శేష జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హన్మా రెడ్డి గారిని ఎమ్మెల్యే గారు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన సభ




కార్యక్రమంలో శేల్గీర గ్రామ ప్రముఖులు, మానూర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,కుటుంబ సభ్యులు,ఆప్తులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని హన్మా రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.

# 486 కిలోల లడ్డూలు సమర్పణ- 486 దీపాలతో గ్రాండ్‌గా మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలు

: మేవాఢ్ పాలకుడు, రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 486వ జయంతి వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయపుర్‌లో ఘనంగా జరిగాయి. మోతీ మగ్రి వద్ద ఉన్న మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని పూలమాలలతో అందంగా తీర్చిదిద్దారు. అలాగే ఆ విగ్రహం వద్ద 486 దీపాలను వెలిగించి, 486 కిలోల లడ్డూలను నైవేద్యంగా సమర్పించారు. మరోవైపు, రాణా ప్రతాప్ జయంతి సందర్భంగా రాజ్‌సమంద్‌లోని వీరత్వానికి, శౌర్యానికి సాక్షిగా నిలిచిన 'హల్దీఘాటి' నేల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అత్యంత భక్తిశ్రద్ధలతో సెలబ్రేషన్స్

ఉదయపుర్‌లోని మోతీ మగ్రి వద్ద మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. అక్కడ ఉన్న మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని పూలమాలలు, ఇతర అలంకరణ సామగ్రితో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహారాణా ప్రతాప్ స్మారక కమిటీ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. మహారాణా ప్రతాప్ వంశస్థులైన డాక్టర్ లక్ష్యరాజ్ సింగ్ మేవార్ తరపున విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ఆచారాలు నిర్వహించారు. అలాగే రాణా ప్రతాప్ విగ్రహం వద్ద 486 దీపాలను వెలిగించి, 486 కిలోల లడ్డూలను నైవేద్యంగా పెట్టారు.

'రాణా ప్రతాప్ జీవితం త్యాగం, దేశభక్తి, పోరాట పటిమకు చిహ్నం'

డాక్టర్ లక్ష్యరాజ్ సింగ్ మేవార్ ఆదేశాల మేరకు ఈ పవిత్రమైన రోజున ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు, సందర్శకులందరికీ స్మారక కేంద్రంలోకి ఉచిత ప్రవేశం కల్పించామని మహారాణా ప్రతాప్ స్మారక కమిటీ పరిపాలనా అధికారి మాన్వేంద్ర సింగ్ తెలిపారు. మహారాణా ప్రతాప్ జీవితం త్యాగం, ఆత్మగౌరవం, దేశభక్తి, పోరాట పటిమకు సాటిలేని చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆ వీరుడికి నిజమైన నివాళి అంటే యువత ఆయన ఆదర్శాలను తమ జీవితంలో ఆచరణలో పెట్టడమేనని, అలాగే దేశ నిర్మాణం, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించడమేనని అభిప్రాయపడ్డారు.

హల్దీఘాటి నేల గురించి తెలుసా?

మహారాణా ప్రతాప్ జయంతి వేళ రాజ్‌సమంద్‌లోని ఆరావళి పర్వత శ్రేణుల మధ్య ఉన్న హల్దీఘాటి నేల గురించి ఆసక్తికర చర్చ నడుస్తోంది. హల్దీఘాటి వీరత్వానికి నిలయం. ఈ పవిత్ర నేల ఇప్పటికీ ధైర్యం, ఆత్మగౌరవం, దేశభక్తితో కూడిన అజరామరమైన గాథను చాటుతూనే ఉంది. ఇక్కడి నేలలోని ప్రతి అణువూ మేవార్ యోధుడు మహారాణా ప్రతాప్, ఆయన వీర సైనికుల అచంచలమైన ధైర్యసాహసాలకు సాక్ష్యంగా నిలుస్తోంది.

కఠిన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, అడవులలో ఏళ్ల తరబడి గడిపినప్పటికీ, వనరుల కొరతతో సతమతమైనప్పటికీ మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం, మాతృభూమి స్వేచ్ఛ విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. అందుకే హల్దీఘాటిని సందర్శించే దేశవిదేశీ పర్యాటకులు అక్కడి నేలకు నివాళులు



అర్పించడమే కాకుండా, ఆ మట్టిని నుదుటిపై తిలకంగా పెట్టుకుంటారు. ఆ మట్టిని ఒక జ్ఞాపికగా తమతో పాటు ఇంటికి తీసుకెళ్తుంటారు.

అక్బర్‌ను ఎదుర్కొన్న రాణా ప్రతాప్

రాజ్‌సమంద్ జిల్లాలోని ఖమ్నోర్ ప్రాంతంలో ఉన్న హల్దీఘాటి కనుమ పసుపు రంగులో ఉండే మట్టికి ప్రసిద్ధి చెందింది. అయితే, ఈ నేల గుర్తింపు కేవలం దాని రంగుపైనే కాకుండా, అక్కడ చిందిన యోధుల రక్తం, చేసిన త్యాగాలపై ఆధారపడి ఉంది. 1576 జూన్ 18న భారత చరిత్రలోనే అత్యంత కీలకమైన పోరాటాలలో ఒకటైన హల్దీఘాటి యుద్ధం సరిగ్గా ఇదే నేలపై జరిగింది. ఈ యుద్ధం కేవలం రెండు సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ మాత్రమే కాదు. ఇది ఆత్మగౌరవం, స్వేచ్ఛా పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. మొఘల్ చక్రవర్తి అక్బర్ మేవార్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించాడు. కానీ మహారాణా ప్రతాప్ అతని ముందు తలవంచడానికి నిరాకరించారు. అక్బర్ అపారమైన సైనిక శక్తిని మహారాణా ప్రతాప్ తన పరిమిత సైన్యంతో ఎదుర్కొన్నారు. మహారాణా ప్రతాప్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, వీరత్వానికి హల్దీఘాటి ప్రతీకగా నిలుస్తోంది.

హల్దీఘాటి కేవలం ఒక చారిత్రక ప్రదేశం మాత్రమే కాదు. ఇది భారతీయ సంస్కృతి, వీరత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక. ఇక్కడి మట్టి ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, త్యాగనిరతిని నింపుతూ స్ఫూర్తినిస్తుంది. పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నప్పటికీ ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం చేసే పోరాటాన్ని ఎప్పుడూ విడిచిపెట్టకూడదని మహారాణా ప్రతాప్ జీవితం మనకు బోధిస్తుంది. హల్దీఘాటి వీరగాథ భవిష్యత్ తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల సందేశాన్ని ఎప్పటికీ అందిస్తుంది. చాలా మంది హల్దీఘాటి మట్టిని తిలకంగా దిద్దుకోవడాన్ని అదృష్టంగా భావిస్తారు. అలాగే హల్దీఘాటి సహజ గంధపు చెట్లకు నిలయంగా ఉంది. ఈ క్రమంలో ఆసియాలోని అతిపెద్ద సహజ గంధపు చెట్ల అడవులలో ఒకటిగా నిలిచింది.

హల్దీఘాటి యుద్ధ సమయంలో అక్బర్ సైన్యం బాద్‌షాహీ బాగ్ వద్ద విడిది చేసింది. పురావస్తు శాఖ ఈ ప్రదేశాన్ని తదనంతర కాలంలో అభివృద్ధి చేసింది. మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా ఇక్కడ ఏటా మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో స్థానికులు, గిరిజనులు, దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు పాల్గొంటారు.

ఆయన వల్లే దేశంలో సనాతన ధర్మం సజీవంగా ఉంది : మంత్రి సంజయ్ శర్మ

మహారాణా ప్రతాప్ వల్లే నేడు దేశంలో, రాజస్థాన్‌లో సనాతన ధర్మం సజీవంగా ఉందని రాజస్థాన్ అటవీ శాఖ మంత్రి సంజయ్ శర్మ తెలిపారు. అందుకు యావత్ భారత్ మహారాణా ప్రతాప్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. అక్బర్ భారత్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ముందుకు వచ్చినప్పుడు మహారాణా ప్రతాప్, శివాజీ మహారాజ్ అతడ్ని అడ్డుకోవడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా దేశమంతా ఆయనకు భక్తిపూర్వక నివాళులు అర్పిస్తోందని వెల్లడించారు.

"మహారాణా ప్రతాప్ జన్మించిన రాజస్థాన్ గడ్డపై నివసిస్తుండటం మన అదృష్టం. హల్దీఘాటి మట్టిని చేతిలోకి తీసుకుంటే ఇప్పటికీ ఒక సున్నితమైన, ఆహ్లాదకరమైన సువాసన వస్తుందని చెబుతుంటారు. అక్బర్ సైన్యంతో పోరాడిన ఆ వీరుల రక్తం ఆ మట్టిలో ఇంకా ప్రవహిస్తున్నట్లు అనిపిస్తుంది. ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ నాయకత్వంలో రాజస్థాన్ అంతటా మహారాణా ప్రతాప్ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారు. మహారాణా ప్రతాప్ స్ఫూర్తిదాయకమైన వారసత్వం నుంచి రాజస్థాన్ ప్రజలు నిరంతరం ప్రేరణ, శక్తిని పొందుతారు. మహారాణా ప్రతాప్ త్యాగనిరతిని ఎప్పటికీ మరువలేం. " అని సంజయ్ శర్మ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో టెస్లా సందడి.. ప్రారంభమైన ఎక్స్‌పీరియన్స్ సెంటర్

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ టెస్లా, హైదరాబాద్ నగరంలో తన కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించింది. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో దీనిని ఏర్పాటు చేశారు. దేశంలో టెస్లా ఏర్పాటు చేసిన ఐదో కేంద్రం ఇది కావడం విశేషం. ఈ కేంద్రం ద్వారా వినియోగదారులు టెస్లా వాహనాలను, వాటిలోని అత్యాధునిక సాంకేతికతను మరియు విశిష్టమైన డిజైన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ సెంటర్‌లో టెస్లా తన సరికొత్త 2026 మోడల్ వై లైనప్‌ను ప్రదర్శనకు ఉంచింది. ముఖ్యంగా మోడల్ వై ప్రీమియం రియర్-వీల్ డ్రైవ్, మోడల్ వై లాంగ్ వీల్‌బేస్ (6-సీటర్) వేరియంట్లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల వినియోగదారులు టెస్ట్ డ్రైవ్‌లు చేయడంతో పాటు, వాహనాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నిపుణుల ద్వారా తెలుసుకోవచ్చు. కేవలం




ప్రదర్శనకే పరిమితం కాకుండా, విక్రయాలు, డెలివరీ మరియు సర్వీస్ వంటి సేవలను అందించేందుకు బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియాలో మరో ప్రత్యేక కేంద్రాన్ని కూడా టెస్లా సిద్ధం చేసింది. భారత్‌లో తన మార్కెట్‌ను విస్తరించే వ్యూహంలో భాగంగా టెస్లా ఈ కొత్త సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇప్పటికే గురుగ్రామ్, ఢిల్లీ, ముంబై మరియు బెంగళూరు నగరాల్లో టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ప్రముఖ టెక్నాలజీ హబ్‌గా పేరొందిన హైదరాబాద్‌లో ఈ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని మరింత బలోపేతం చేసుకోవాలని కంపెనీ ఆకాంక్షిస్తోంది.

# బోర్పట్ల అభివృద్ధికి కృషి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి










సమస్త ప్రక్షాళనం/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని బోర్పట్ల గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో గ్రామపంచాయతీ నిధులు, ఉపాధి హామీ నిధులతో చేపట్టిన రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, పరిశ్రమల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లను, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. పరిశ్రమల సహకారంతో గ్రామ విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బోర్పాట్ల సర్పంచ్ గంగారెడ్డి గ్రామాభివృద్ధికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు సుజాతసత్యం,పిఏసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ, మాజీ సర్పంచ్ కిష్టయ్య, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు మణిదీప్, ఎంపిటిసిల పోరంమాజీ మండల అధ్యక్షులు తలారి రాజేందర్, సుజాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొన్యాల వెంకటేశం, సర్పంచులు శ్రీహరి, భూపాల్ రెడ్డి, వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ కాసాల విట్టల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, శశిధర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, సందీప్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షన్ పేదలకు టెన్షన్.

**మాట తప్పిన కాంగ్రెస్.**

**బిఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి.**



**సమస్త ప్రక్షాళనం కుత్బుల్లాపూర్, జూన్ 17:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, పేదలకు పెన్షన్లు పంపిణీ చేయడంలో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ నరకం చూపిస్తోందని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను ఆయన ఎత్తిచూపారు.

మాట తప్పిన కాంగ్రెస్:

ఎన్నికల సమయంలో దివ్యాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక దానిని విస్మరించడం దారుణమని పేర్కొన్నారు.

పాత, కొత్తవి కలిపి దాదాపు 20 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం 2 లక్షల పెన్షన్లకే పరిమితమవ్వడం మిగతా 18 లక్షల మంది అర్హుల పొట్ట కొట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా పెన్షన్లు అందేవని, కానీ నేడు కాంగ్రెస్ పాలనలో పేదలకు కేవలం "టెన్షన్" మాత్రమే మిగిలిందని విమర్శించారు.

తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలి:

జీడిమెట్ల 132 డివిజన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులందరికీ తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని, హామీ ఇచ్చిన మేరకు పెంచిన పెన్షన్ మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని వీరారెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

# గౌతమ్ వరల్డ్ స్కూల్ ప్రారంభించిన బిజెపి రాష్ట్ర ఉప అధ్యక్షురాలు కొల్లి మాధవి, పాఠశాలల చైర్మన్ ఎం వెంకటనారాయణ







నిజాంపేట సర్కిల్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ పూజిత ఎన్క్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమ్ వరల్డ్ పాఠశాలను ప్రారంభించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, గౌతమ్ మోడల్ స్కూల్ చైర్మన్ ఎం వెంకటనారాయణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ మోడల్ స్కూల్ ఎంతో పేరు ప్రతిష్ఠ గల పాఠశాలని విద్యార్థిని విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంత ముఖ్యమన్నారు పాఠశాలలో విశాలమైన గదులు, చుట్టూ చల్లటి గాలి, మంచి ప్లేగ్రౌండ్ ఉందని అందులో క్రికెట్ స్టేడియం, బాస్కెట్బాల్ స్టేడియం, ఫుట్బాల్ స్టేడియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రోజుకు రెండు గంటల పాటు విద్యార్థినీ విద్యార్థులకు ఆటపాటలలో శిక్షణ ఇస్తే వారి మేధాశక్తి కూడా పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గౌతం వరల్డ్ స్కూల్ 68వ బ్రాంచిని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేశామని పాఠశాలలో నర్సరీ నుండి ఎనిమిదవ తరగతి వరకు విద్యాబోధన మంచి ఉన్నతమైన చదువులు చదివిన అధ్యాపకులచే విద్యను బోధిస్తామని , పిల్లలకు కంప్యూటర్ శిక్షణ ల్యాబ్ ఉందని పిల్లలకు విద్యతోపాటు మంచి నైపుణ్యమైన క్రీడా మాస్టర్ లతో క్రీడా శిక్షణ కూడా ఉంటుందన్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ నుంచి పీజీ టీఎల్ క్రికెట్కు 19 మంది సెలెక్ట్ అయ్యారని రాబోకాలంలో మన గౌతం పాఠశాల నుండి మరింత మందిని ఆట పోటీలలో తీర్చిదిద్ది నేషనల్, ఇంటర్నేషనల్ కు వెళ్లే విధంగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌతం పాఠశాలల డైరెక్టర్ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, పూజిత ఎన్క్లేవ్ ఫౌండర్ ప్రసాదరావు, పూజిత ప్రెసిడెంట్ శరత్ చౌదరి గంటా, పూజిత పిఆర్ఓ విద్యాసాగర్ అనంతుల, బిజెపి తెలంగాణ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ కిరణ్, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లు పాల్గొన్నారు.




# రూ. 4 కోట్ల నగల చోరీ వెనుక క్రేజీ లవ్ స్టోరీ.. అసలు కథ తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే..!

ప్రేమ కోసం తాజ్ మహల్ కట్టిన ప్రేమికులను చూశాం.. కానీ పెళ్లి ఖర్చుల కోసం ఏకంగా రూ. 4 కోట్ల నగల దుకాణాన్నే ముంచేసిన ఈ ఘనుడి లవ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈజీ మనీ కోసం షార్ట్‌కట్ వెతికితే చివరికి మిగిలేది జైలు ఊచలేనని ఈ ఘటన మరోసారి నిరూపించింది.ప్రేమించిన అమ్మాయితో ఏడడుగులు వేయాలనుకున్నాడు.. ఆ పెళ్లిని కాస్త గ్రాండ్‌గా, లగ్జరీగా ప్లాన్ చేయాలనుకున్నాడు. కానీ, చేతిలో రూపాయి లేదు. దాంతో ఓ మైండ్ బ్లోయింగ్ సినిమా ప్లాన్ వేశాడు. ఏకంగా పని చేస్తున్న నగల దుకాణంలోనే రూ. 4 కోట్ల విలువైన బంగారం, వజ్రాలను ఊడ్చేశాడు! ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో జరిగిన ఈ షాకింగ్ క్రైమ్ స్టోరీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.ప్లాన్ ప్రకారమే స్కెచ్.. నెలన్నర ముందే ఎంట్రీ!

ఈ సినిమా తరహా దోపిడీకి పాల్పడిన కిలాడీ దొంగ పేరు నితిన్ వర్మ. తన గర్ల్‌ఫ్రెండ్ కాజల్ వర్మతో ఎలాగైనా లగ్జరీ లైఫ్ లీడ్ చేయాలనేది ఇతగాడి డ్రీమ్. అందుకోసమే గాజియాబాద్‌లోని ఒక ప్రముఖ గోల్డ్ షోరూమ్‌ను టార్గెట్ చేశాడు. పక్కా ప్లాన్‌తో నెలన్నర క్రితమే ఆ నగల దుకాణంలో ఉద్యోగిగా చేరాడు. స్టోర్ లోపల ఏముంది? సెక్యూరిటీ సిస్టమ్ ఎలా పనిచేస్తుంది? అత్యంత విలువైన వజ్రాలు, రత్నాలు, బంగారు ఆభరణాలు ఎక్కడ దాస్తారు? అనే ప్రతి చిన్న విషయాన్ని చాలా గుప్తంగా గమనించాడు. ఎవరికీ కనీసం అనుమానం రాకుండా నమ్మకంగా నడుచుకున్నాడు.మందు పార్టీ.. క్యాషియర్‌కు స్లో పాయిజన్ లాంటి ప్లాన్..!

జూన్ 12న అసలు కథ మొదలైంది. తనకు, కాజల్‌కు పెళ్లి ఫిక్స్ అయిందని నమ్మించి షోరూమ్ స్టాఫ్ మొత్తానికి గ్రాండ్ 'లిక్కర్ పార్టీ' (మందు పార్టీ) ఇచ్చాడు నితిన్. ఈ పార్టీకి నితిన్ తండ్రితో పాటు అతని ప్రియురాలు కాజల్ కూడా హాజరైంది. ప్లాన్ ప్రకారం.. షోరూమ్ తాళాల బాధ్యత చూసే క్యాషియర్ గౌతమ్ రాజ్‌ను టార్గెట్ చేశారు. అతడితో బలవంతంగా ఎక్కువ మద్యం తాగించారు. పార్టీ ముగిసిన తర్వాత, పూర్తిగా మత్తులో ఉన్న క్యాషియర్‌ను ఇంటి దగ్గర దించుతానని నమ్మించి బైక్‌పై ఎక్కించుకున్నాడు. ఆ క్రమంలోనే అతడి జేబులో ఉన్న షోరూమ్ ఒరిజినల్ తాళాలను చాలా చాకచక్యంగా కొట్టేశాడు.

కేవలం 25 నిమిషాల్లో రూ. 4 కోట్లు మాయం!



మరుసటి రోజు తెల్లవారుజామున అసలు ఆపరేషన్ మొదలైంది. రాత్రి పూట కాపలా ఉండే సెక్యూరిటీ గార్డు ఉదయం 7 గంటలకు తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళిపోయాడు. సరిగ్గా అదే సమయానికి నితిన్ తన స్నేహితుడితో కలిసి బైక్‌పై షోరూమ్‌కు చేరుకున్నాడు. దొంగిలించిన తాళాలతో చాలా కూల్‌గా షట్టర్ తెరిచి లోపలికి వెళ్లారు.

షోరూమ్‌లో కనీసం ఎలాంటి 'యాంటీ థెఫ్ట్ అలారం సిస్టమ్' (ూత్అఉ-ష్త్రవట్ ఖశ్రీఖతీఎ ంఎర్వఎ) లేకపోవడం వాళ్లకు ప్లస్ పాయింట్ అయింది. కేవలం 25 నిమిషాల వ్యవధిలో మొదటి అంతస్తులో ఉన్న బంగారం, వజ్రాలు, విలువైన నవరత్నాలు పొదిగిన రూ. 4 కోట్ల విలువైన నగలను బ్యాగుల్లో సర్దేసుకుని అక్కడ నుంచి చెక్కేశారు.

ట్విస్ట్ ఇచ్చిన పోలీసులు..!

ఉదయం షోరూమ్ తెరిచేసరికి జరిగిన ఘోరం వెలుగులోకి వచ్చింది. యాజమాన్యం ఫిర్యాదుతో రంగంలోకి దిగిన గాజియాబాద్ పోలీసులు సీసీటీవీ (జజుఎ) ఫుటేజ్, కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు స్పీడప్ చేశారు. నితిన్ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, క్యాషియర్ తాళాలు పోవడం వంటి లింకులను కనెక్ట్ చేస్తూ కేవలం గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. పోలీసుల ఇంటరాగేషన్‌లో నితిన్ నిజాలన్నీ కక్కేశాడు. తన ప్రియురాలితో అట్టహాసంగా పెళ్లి చేసుకోవడానికి, ఆ తర్వాత లగ్జరీగా సెటిల్ అవ్వడానికే ఈ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నితిన్ వర్మతో పాటు అతనికి సహకరించిన తండ్రిని, దొంగతనానికి ప్లాన్ గీసిన ప్రియురాలు కాజల్ వర్మను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి మెజారిటీ రికవరీ చేసినట్లు సమాచారం.

# జూలూరుపాడులో బూత్ లెవెల్ ఆఫీసర్ ,బూత్ లెవెల్ ఏజెంట్ లకు శిక్షణ కార్యక్రమం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాము ) సందర్భంగా బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వైరా ఇంచార్జ్ ఈ ఆర్ ఓ శ్రీజా ఆధ్వర్యంలో, ఏ ఈ ఆర్ వో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, తొలగింపులు మరియు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన విధులపై బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, మాస్టర్ ట్రైనర్స్ షేక్ సర్వర్ బాబు, హరిబాబు, చంద్రకాంత్ మండల అధ్యక్షులు, సర్పంచులు, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లు మరియు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటమాలి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం- శ్రీశైలం దేవస్థానం ఈవో



ఈవో ఎం శ్రీనివాసులు గారి తో స్టేట్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై ఆశీర్వాదం ఆయన కలసి వినతి పత్రం సమర్పించి ఆయనతో మాట్లాడుతూ తమరి పరిధిలో తోటమాలి కాంట్రాక్ట్ కార్మికులు గత 30 ఏళ్లుగా తోట అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని. అయితే వారికి కేవలం 9200 మాత్రమే జీతాలు ఇస్తున్నారని. వారికి పని భద్రత గాని ఆరోగ్య భద్రత గాని లేదని ప్రమాదవశాత్తు చనిపోతే ఎటువంటి ఆర్థిక సాయం చేయట్లేదని తోటమాలిగా పనిచేసిన ఇద్దరు కార్మికులు మృతి చెందారు వారి కుటుంబాలు ఎటువంటి ఆర్థిక సాయం అందించలేదని. తోటలో పనిచేస్తున్న కార్మికులు తేలు పాములు కాటుకు గురవుతుంటారు . ఏ మాత్రం ప్రమాదం జరిగిన కనీసం మెడికల్ ఆరోగ్య భద్రత లేదని. కార్మికులకు పని భద్రత ఆరోగ్య భద్రత. కల్పిస్తూ పెరిగిన నిత్యవసర ధరల నేపథ్యంలో కనీస వేతన చట్టాన్ని అమలు చేసి జీతాలు పెంచాలని సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని ఆయన కోరగా స్పందించిన ఆయన ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమస్యలు పరిష్కరింపబడుల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఆయన కలిసిన వారిలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తోటమాలి కాంట్రాక్ట్ లేబర్ వర్కర్స్ యూనియన్. అధ్యక్షులు గోపాల్ నాయక్ దామోదర్ రెడ్డి శివలింగం. రాజు నాయక్ నాగరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లా శ్రీశైలం దర్శనానికి విచ్చేసిన బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కలిసిన అఖిలభారత హిందూ ఫెడరేషన్ అధ్యక్షుడు ఏ కాశయ్య



శ్రీశైలం దేవస్థానంలో కేంద్రం గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అఖిలభారత హిందూ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆరెపాటి కాశయ్య బిజెపి మండలాధ్యక్షుడు చదువుల శ్రీను మరి కొంతమంది నాయకులు అటవీశాఖ సంబంధించిన చెక్పోస్టులు మరియు ఇష్టకామేశ్వరి దేవి దర్శనం కొరకు దగ్గరికి వెళ్ళటానికి భక్తులు ఇబ్బంది పడుతున్నారు శిఖరం దగ్గర టికెట్ కౌంటర్ ఉండడం వల్ల చాలా ఇబ్బంది కలుగుతుందని భక్తులు వాపోతున్నారు అదే టికెట్ కౌంటర్ శ్రీశైలం దేవస్థానంలోని ఏర్పాటు చేస్తే టికెట్లు పెంచి భక్తులకు ఇబ్బంది కలక్కుండా మంచి సదుపాయాలు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా చేయాలని అదేవిధంగా శ్రీశైలం దర్శనానికి వచ్చే భక్తులు అటవీ శాఖ ఏర్పాటు చేసిన చెక్పోస్టులు భక్తులకి దర్శనానికి ఇబ్బంది లేకుండా ఉదయం ముందుగాఒక గంట సమయం రాత్రి ఒక గంట ఎక్కువ సమయంపెంచవలసిందిగా భక్తుల కోరిక మేరకు మంత్రి కి వివరించడం జరిగింది శ్రీశైలంలో జరుగుతున్న పరిణామాలు కొంత చర్చకు రావడం జరిగింది ఆన్లైన్ నుండి ఆఫ్లైన్ కూడా ఏర్పాటు చేయాలని భక్తులకు ఇబ్బంది కలగకుండా మంత్రి ని కోరడం జరిగింది ఎన్ హెచ్ 765 ఫోర్ లైన్ రోడ్డు త్వరలోనే ఏర్పాటు అవుతుందని గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పడం జరిగింది

# తెలంగాణలో ఆగని వడగాల్పులు.. జూన్ 20 తర్వాతే రుతుపవనాల విస్తరణ

**తెలంగాణలో జూన్ 20 వరకు కొనసాగనున్న పొడి వాతావరణం**

**ఉత్తర, తూర్పు జిల్లాలకు మూడు రోజుల పాటు వడగాల్పుల హెచ్చరిక**

**సూర్యాపేట జిల్లా మోతెలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**

**హైదరాబాద్, భద్రాచలం వరకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు**

**రాష్ట్రంలో అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు**



తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి.బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20-21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2-3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.




# ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్స్‌కు టూరిస్టుల ఫిదా!

చుట్టూ ఆకాశాన్ని తాకే హిమాలయ పర్వతాలు, మధ్యలో పచ్చని మైదానంలో ప్రకృతి సోయగాల మధ్య గోల్ఫ్ ఆట. ఇది వింటుంటేనే ఎంతో ఆహ్లాదంగా ఉంది కదూ. అలాంటి ప్రదేశం నిజంగా ఉందా? అనే సందేహం కూడా మొదలవుతుంది. కానీ అది నిజంగానే ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్సుల్లో ఒకటిగా పేరొందిన గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్ ప్రస్తుతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ గోల్ఫ్ కోర్స్ వేసవిలో పచ్చదనంతో కళకళలాడుతుండగా, శీతాకాలంలో దట్టమైన మంచు దుప్పటి కప్పుకుని మరో అందాన్ని సంతరించుకుంటుంది. అరుదైన పూలతో ఉండే ఈ ప్రకృతి రమణీయ ప్రదేశాన్ని చూసేందుకు దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివస్తున్నారు.

18 హోల్స్‌తో గోల్ఫ్ కోర్స్

కశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో సముద్ర మట్టానికి సుమారు 2,650 మీటర్ల (8,694 అడుగులు) ఎత్తులో ఉన్న ఈ గోల్ఫ్ కోర్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పచ్చని మైదానాలు, చుట్టూ మంచు పర్వతాల నడుమ విస్తరించిన ఈ కోర్స్, గోల్ఫ్ క్రీడాకారులను మాత్రమే కాకుండా సాధారణ పర్యటకులను కూడా విశేషంగా ఆకర్షిస్తోంది. 18 హోల్స్‌తో రూపొందించిన ఈ గోల్ఫ్ కోర్స్ భారతదేశంలోనే అత్యంత పొడవైన గోల్ఫ్ కోర్స్‌గా పేరుగాంచింది.

ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఈ గోల్ఫ్ కోర్స్ సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. వేసవి, వర్షాకాలాల్లో పచ్చదనంతో మెరిసిపోతూ గోల్ఫ్ ప్రేమికులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వివిధ రకాల అడవి పూలు వికసించి ఈ ప్రాంత సౌందర్యాన్ని మరింత రెట్టింపు చేస్తాయి. శీతాకాలంలో భారీగా మంచు కురవడంతో గోల్ఫ్ కోర్స్ పూర్తిగా మంచుతో కప్పుకుపోతుంది. ఆ సమయంలో ఈ ప్రాంతాన్ని స్కీయింగ్, ఇతర శీతాకాల క్రీడల కోసం వినియోగిస్తారు. దీంతో ఏడాది పొడవునా గుల్మార్గ్ పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్‌కు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. బ్రిటిష్ పాలన కాలంలో 1911లో దీనిని నిర్మించారు. అనంతరం 1922లో ఇక్కడ తొలి గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. అప్పటి నుంచి ఇది అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు గుల్మార్గ్‌కు చేరుకుంటున్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు గోల్ఫ్ ఆడుతూ తమ సెలవులను ఆనందంగా గడుపుతున్నారు.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోస్టాఫీస్

ఇదిలా ఉండగా హిమాచల్ ప్రదేశ్‌లో కూడా ఓ ప్రదేశం టూరిస్టుల హాట్‌స్పాట్‌గా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ హిక్కిమ్ పోస్టాఫీస్‌కు వేసవి కాలంలో



పర్యటకులు భారీగా పోటెత్తారు. దాదాపు అందరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్న ఈ కాలంలో, ఇక్కడకు వచ్చే పర్యటకులు అందరూ పాతపద్ధతిలో ఉత్తరాలు రాయడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. స్పెషల్ పోస్టు కార్డుల కోసం క్యూలో నిల్చుంటున్నారు. స్పితి లోయలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (14,567 అడుగులు) హిక్కిమ్ పోస్టాఫీస్ ఉంది.

దీని స్పెషాలిటీ ఏమిటంటే, ఈ ఇంటర్నెట్ యుగంలో కూడా ఈ పోస్టాఫీస్‌లో రికార్డు స్థాయిలో పోస్టు కార్డులు అమ్ముడుపోతున్నాయి. మే నెలలో వీటి అమ్మకం ద్వారా రూ.2,08,500 రాబడి రాగా, జూన్‌లో ఇప్పటికే రూ.1,83,000 విలువైన కార్డులు, స్టాంపులు అమ్ముడు పోవడం గమనార్హం. ప్రపంచంలోనే ఇది అత్యంత ఎత్తైన హిక్కిమ్ పోస్టాఫీస్ కావడంతో ఇక్కడకు వచ్చే పర్యటకులు తమ బంధువులు, స్నేహితులకు ఈ పోస్టాఫీస్ నుంచి స్పెషల్ కార్డులు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇందుకోసం క్యూలైన్లలో నిలబడి పోస్టు కార్డులు, స్టాంపులు కొంటున్నారు. ఈ రద్దీ ఎంతగా ఉందంటే రాత్రి వరకు పోస్టాఫీస్ తెరిచే ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

# వైద్యులే లక్ష్యంగా సైబర్ మాయాజాలం..



నగరంలో సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాల్చుతున్నాయి. నిరక్షరాస్యులు, సామాన్యులే కాకుండా సమాజంలో అత్యంత గౌరవప్రదమైన హోదాలో ఉన్న విద్యావంతులను సైతం సైబర్ నేరగాళ్లు చాకచక్యంగా బురిడీ కొట్టిస్తున్నారు. ప్రస్తుతం సైబర్ ముఠాల టార్గెట్ వైద్యులుగా మారినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ) సంచలన విషయాలను వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణలో మొత్తం 735 మంది వైద్యులు సైబర్ మోసాల బారిన పడి దాదాపు రూ. 29.8 కోట్లను కోల్పోయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్‌లో సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తుండగా, ఇప్పుడు వైద్యులే మోసగాళ్ల ప్రధాన లక్ష్యంగా మారినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ) వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబర్ 2024 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో మొత్తం 735 మంది వైద్యులు సైబర్ మోసాల బారిన పడి దాదాపు రూ. 29.8 కోట్లను కోల్పోయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్య వృత్తి నిపుణులకు ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రారంభించింది.

ఉన్నత విద్యావంతులైనా తప్పని ముప్పు ఉ శిఖా గోయల్:

ఈ పెరుగుతున్న మోసాల నేపథ్యంలో వైద్య వృత్తి నిపుణులకు ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రారంభించింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (×జజజ)లో వైద్య రంగానికి చెందిన 72 మంది ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ౧+జూదీ డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు ఇప్పుడు అధిక విద్యావంతులు, వృత్తిపరంగా విజయవంతమైన వ్యక్తులను కూడా అత్యంత చాకచక్యంగా టార్గెట్ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. చదువు, ఉద్యోగ హోదా లేదా సామాజిక స్థాయి ఎంత ఉన్నా సైబర్ మోసాల నుంచి ఎవరూ పూర్తిగా సురక్షితులు కాదని, అప్రమత్తత మరియు వెంటనే ఫిర్యాదు చేయడమే ప్రధాన రక్షణ మార్గాలని సూచించారు.

ఏ రకమైన మోసాల్లో ఎంత నష్టం?

౧+జూదీ గణాంకాల ప్రకారం వ్యాపార, పెట్టుబడి (బిజినెస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్) మోసాల వల్ల అత్యధిక నష్టం జరిగింది. ఈ కేటగిరీలో 127 మంది వైద్యులు రూ. 22.3 కోట్లను కోల్పోయారు. అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగిన మోసాల్లో 22 మంది డాక్టర్లు రూ. 2.2 కోట్లను కోల్పోయారు. గుర్తింపు దొంగతనం (ఐడెంటిటీ థెఫ్ట్) కేసుల్లో 144 మంది వైద్యులు సుమారు రూ. 2 కోట్ల మేర నష్టపోయినట్లు వెల్లడైంది.

ఇక వ్యక్తిగత వివరాలు లేదా అధికారుల పేర్లు ఉపయోగించి మోసం చేసే ఇంపర్సనేషన్ స్కామ్‌లలో 181 మంది వైద్యులు రూ. 1.3 కోట్లను కోల్పోగా, ఆన్‌లైన్ ప్రకటనల ద్వారా జరిగే మోసాల్లో 188 మంది డాక్టర్లు మరో రూ. 1 కోట్ల మేర నష్టపోయారు.

వీటితో పాటు ఉద్యోగాలు, రుణాలు, బీమా, యూపీఐ లావాదేవీలు, మ్యాట్రిమోనీ, సెక్స్టోర్షన్, క్రిప్టోకరెన్సీ పెట్టుబడుల పేరుతో కూడా వైద్యులను మోసం చేసిన ఘటనలు నమోదయ్యాయి.

సైబర్ సేఫ్టీ: అధికారుల కీలక సూచనలు

సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, పెట్టుబడి ఆఫర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. తెలంగాణలో వైద్యులను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ఈ సైబర్ మోసాలు ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి.

# ఇది సైలెంట్ కిల్లర్.. అలాంటి మరణాల్లో తెలంగాణ నెం.1.. కారణాలు ఏంటో తెలుసా..?

తెలంగాణలో కిడ్నీ వ్యాధులు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. ఐసీఎంఆర్‌కు చెందిన ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తాజా అధ్యయనం ప్రకారం, దేశంలోనే కిడ్నీ వ్యాధుల వల్ల అత్యధిక మరణాలు నమోదవుతున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ప్రతి లక్ష జనాభాకు దాదాపు 20 మంది కిడ్నీ వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు.

తెలంగాణ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలోనే కిడ్నీ వ్యాధి మరణాల రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఒకవైపు వైద్య రంగంలో ఎంతో ప్రగతి సాధిస్తున్నామని అనుకుంటున్న తరుణంలో.. ప్రతిష్టాత్మక ఐసీఎమ్ఆర్ కి చెందిన ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రచురించిన తాజా అధ్యయనం ఈ షాకింగ్ నిజాలను బయటపెట్టింది. తెలంగాణలో ప్రతి లక్ష జనాభాకు దాదాపు 20 మంది కిడ్నీ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. కిడ్నీ మరణాల రేటులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అత్యంత తక్కువ కిడ్నీ మరణాలు నమోదైన రాజస్థాన్ తో పోలిస్తే తెలంగాణలో ఈ రేటు ఏకంగా మూడు రెట్లు ఎక్కువ ఉంది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ 11.64, కేరళ 9.1, తమిళనాడు 9.83 లతో పోల్చినా తెలంగాణలోనే మరణాల తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. దేశంలోనే అత్యధికంగా కొత్త కిడ్నీ కేసులు నమోదవుతున్న రాష్ట్రం హర్యానా లక్షకు 316 మంది. తెలంగాణలో కొత్త కేసుల సంఖ్య లక్షకు 241 దేశ సగటుకు దగ్గరగానే ఉంది. కానీ, మరణాల రేటుకు వచ్చేసరికి మాత్రం తెలంగాణ అందరికంటే ముందుంది.అంటే.. ఇక్కడ వ్యాధిని ముందే గుర్తించలేకపోవడం, లేదా సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు.

తెలంగాణలో కిడ్నీలు పాడైపోవడానికి, మరణాలు పెరగడానికి ప్రధాన కారణాల పై వైద్యులు విశ్లేషణ ఇలా..




1. డయాబెటిస్.. తెలంగాణలో కిడ్నీ మరణాలకు టైప్-2 డయాబెటిస్ అతిపెద్ద కారణం. రాష్ట్రంలో జరిగే కిడ్నీ మరణాలలో 25 శాతం మధుమేహం వల్లే జరుగుతున్నాయి. దేశంలోనే ఇది అత్యధిక శాతం.
2. హైపర్ టెన్షన్..అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేయడం వల్ల కిడ్నీల ఫిల్ట్రేషన్ వ్యవస్థ దెబ్బతింటోంది.
3. యూత్ లో కొత్త ట్రెండ్స్.. 20 ఏళ్లకే బీపీ బారిన పడటం, జిమ్‌లకు వెళ్లే యువత మెడికల్ గైడెన్స్ లేకుండా ప్రోటీన్ సప్లిమెంట్లు, క్రియాటిన్‌లిలి విపరీతంగా వాడటం వల్ల కిడ్నీలు త్వరగా పాడవుతున్నాయని నిమ్స్ వైద్యులు హెచ్చరిస్తున్నారు.
4. నొప్పి నివారణ మాత్రలు.. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న నొప్పికైనా ఆర్ఎంపీల దగ్గరకు వెళ్లడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్ వాడటం కిడ్నీలను నిర్వీర్యం చేస్తోంది.
5. ఆలస్యంగా గుర్తించడం.. కిడ్నీ వ్యాధిని ముందే గుర్తించే యూరిన్ ప్రోటీన్ టెస్ట్, బ్లడ్ క్రియాటినిన్ పరీక్షలను చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. నూటికి 50 నుండి 60 మంది రోగులు నేరుగా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లోనే ఆసుపత్రికి వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 100కు పైగా కేంద్రాల్లో ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తున్నప్పటికీ.. వ్యాధి రాకుండా ముందే అడ్డుకోవడం, ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకం. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన వారు, బీపీ, షుగర్ ఉన్నవారు క్రమంతప్పకుండా కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే ఈ సైలెంట్ కిల్లర్ ముమ్ముందు మరిన్ని ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉంది.

ప్రశ్న: దేశంలోనే కిడ్నీ వ్యాధి మరణాల రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
జవాబు: తెలంగాణ రాష్ట్రం.

ప్రశ్న: దేశంలోనే అత్యంత తక్కువ కిడ్నీ మరణాలు నమోదైన రాష్ట్రం ఏది?
జవాబు : రాజస్థాన్ రాష్ట్రం.

ప్రశ్న: దేశంలోనే అత్యధికంగా కొత్త కిడ్నీ కేసులు (లక్షకు 316) నమోదవుతున్న రాష్ట్రం ఏది?
జవాబు: హర్యానా రాష్ట్రం.

ప్రశ్న: కిడ్నీ వ్యాధిని ముందే గుర్తించడానికి చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షలు ఏవి?
జవాబు: యూరిన్ ప్రోటీన్ టెస్ట్ బ్లడ్ క్రియాటినిన్ పరీక్షలు, అలాగే బీపీ, షుగర్.

# రైతు భరోసా విడుదలకు డేట్ ఫిక్స్.. అకౌంట్లోకి ఆ రోజు నుంచే.. ప్రభుత్వం నుంచి ప్రకటన

రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిధుల విడుదలకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 26వ తేదీ నుంచే వీటిని రిలీజ్ చేయనున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే..

తెలంగాణ రైతులకు భారీ గుడ్ న్యూస్. రైతు భరోసా నిధుల విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల 26 నుంచి రైతు భరోసా నిధులు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లలో జమ కానున్నాయి. రాబోయే వానాకాలం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సాయాన్ని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. వర్షాకాలం సీజన్ మొదలైన క్రమంలో తక్షణమే నిధులు విడుదల చేయాలని వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు 1.50 కోట్ల ఎకరాలకు రూ. 6 వేల చొప్పున అందించేందుకు రూ. 9 వేల కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నిధులను వ్యవసాయశాఖకు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలకు కేబినెట్



ఆమోదముద్ర వేయనుంది.

కేబినెట్‌ఆమోదం అనంతరం నిధులు విడుదల ప్రాసెస్ ప్రారంభం అవుతుందని అధికారులు చెబుతున్నారు. విడతల వారీగా లబ్ధిదారులకు నిధులు బదిలీ చేయనున్నారు. జూన్ 26వ తేదీన ఎకరంలోపు పోలంకు సంబంధించిన నిధులు విడుదల చేస్తారు. తొలిరోజు మొత్తం 73 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఆ తర్వాత మిగిలిన రైతులకు విడతల వారీగా అందించనున్నారు. ఎక్కువ పోలం ఉన్నవారికి విడతల వారీగా జమ చేయనున్నారు. నేరుగా వీటిని బ్యాంక్ అకౌంట్లలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. సన్న బియ్యం పండించేవారికి ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంది. ఇకపై 7 రకాల సన్న వడ్ల విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు రైతు వేదికల్లో అందుబాటులో ఉంచాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. రైతు వేదికలు కేవలం సమావేశాలకే పరిమితం కాకూడదని, ఆ వేదికలు రైతుల కోసం సేవా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వేదికల వద్ద వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. వీటి పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లు చూసుకోవాలని రేవంత్ తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇస్తోందది. దీంతో దానికి అనుగుణంగా 7 రకాల సన్న వడ్ల విత్తనాలను ప్రభుత్వం రైతులకు అందించేందుకు సిద్ధం చేసింది. ఇక విత్తనాల సరఫరా నుంచి పంట కొనుగోళ్ల వరకు ప్రతీ విషయంలో ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. పంట వేసిన దగ్గర నుంచే పంట రికార్డులు, రైతుల వివరాలు, దిగుబడి అంచనాలు, డిజిటల్ ల్యాండ్ మ్యాపింగ్, ధాన్యం కొనుగోళ్లు వంటి సమాచారం మొత్తం వ్యవసాయ శాఖ దగ్గర ఉండాలన్నారు.

# దేశంలో రక్తపాతం సృష్టించాలన్న పాకిస్తాన్ ప్లాన్.. ఐఎస్ఐ ఉగ్ర కుట్ర భగ్నం!



దేశంలో విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐపన్నిన మరో భారీ కుట్రను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ భగ్నం చేసింది. ఐఎస్ఐ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు పనిచేస్తున్న ఉగ్రవాద మాడ్యూల్‌ను ఛేదించిన పోలీసులు, మరో ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌తో దేశంలోని భద్రతా సంస్థలు, ముఖ్యంగా పోలీసు సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని పాక్ మద్దతుతో నడుస్తున్న ప్రమాదకర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది.దేశంలో విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ పన్నిన మరో భారీ కుట్రను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ భగ్నం చేసింది. ఐఎస్ఐ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు పనిచేస్తున్న ఉగ్రవాద మాడ్యూల్‌ను ఛేదించిన పోలీసులు, మరో ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌తో దేశంలోని భద్రతా సంస్థలు, ముఖ్యంగా పోలీసు సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని పాక్ మద్దతుతో నడుస్తున్న ప్రమాదకర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది.అరెస్టయిన వారిలో సోహెల్, సోను మీనా, సచిన్ కుమార్ మీనా, మహమ్మద్ కైఫ్, మహమ్మద్ రిహాన్ ఉన్నారు. వీరి వద్ద నుంచి ఐదు పిస్టళ్లు, పది తూటాలు, పాకిస్తాన్ అనుకూల పోస్టర్లు, అభ్యంతరకర వీడియోలు, మొబైల్ ఫోన్లలో భద్రపరిచిన నిఘా దృశ్యాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, పాకిస్తాన్‌లో ఉన్న ఐఎస్ఐ హ్యాండ్లర్ షెహ్‌జాద్ భట్టీ ఈ ముఠాను నడిపిస్తున్నాడు. సోషల్ మీడియా ద్వారా భారతీయ యువతను ఆకర్షించి, వారిని దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు మళ్లించడం ఈ నెట్‌వర్క్ ప్రధాన లక్ష్యంగా పోలీసులు గుర్తించారు.ముఖ్యంగా ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్లు, భద్రతా శిబిరాలు, కీలక ప్రభుత్వ సంస్థలపై నిఘా పెట్టాలని వీరికి ఆదేశాలు అందినట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా పోలీసు అధికారులనే లక్ష్యంగా చేసుకుని 'టార్గెట్ కిల్లింగ్స్'కు ప్రణాళికలు రచించినట్లు అధికారులు వెల్లడించారు. పలు పోలీస్ స్టేషన్ల రెక్కీ వీడియోలు పాకిస్తాన్‌కు పంపినట్లు గుర్తించారు. ఈ వీడియోల ఆధారంగా భవిష్యత్ దాడులకు కుట్ర పన్నినట్లు అనుమానిస్తున్నారు.ఇక "తహ్రీక్-ఏ-తాలిబాన్ హిందుస్తాన్ (ఝఎ)" పేరుతో దేశంలో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసినట్లు వెల్లడైంది. గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం, వాటి వీడియోలను చిత్రీకరించి పాకిస్తాన్‌లోని హ్యాండ్లర్లకు పంపడం వంటి పనులకు నిందితులకు డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే ఇదే మాడ్యూల్‌కు చెందిన మరో ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసిన స్పెషల్ సెల్, ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని తెలిపింది. దేశంలో విద్రోహ చర్యలకు పాక్ ఐఎస్ఐ ప్రోత్సాహం అందిస్తున్న మరో నెట్‌వర్క్‌ను బయటపెట్టిన ఈ ఆపరేషన్‌తో దేశవ్యాప్తంగా భద్రతా సంస్థలు హైఅలర్ట్ ప్రకటించాయి. అరెస్టయిన నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు ప్రత్యేక బృందాలు ముమ్మరంగా విచారణ కొనసాగిస్తున్నాయి.

# జీ-7 సదస్సులో మళ్లీ 'మెలోడీ' మ్యాజిక్.. మోదీని చూసి మెలోని ఏమన్నారో తెలుసా?



ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రపంచ దేశాల అగ్రనేతలు కీలక అంతర్జాతీయ అంశాలపై చర్చించినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మధ్య జరిగిన సరదా సంభాషణే ప్రధాన ఆకర్షణగా మారింది. ఇద్దరు నాయకుల మధ్య జరిగిన హాస్యభరిత సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రపంచ దేశాల అగ్రనేతలు కీలక అంతర్జాతీయ అంశాలపై చర్చించినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మధ్య జరిగిన సరదా సంభాషణే ప్రధాన ఆకర్షణగా మారింది. ఇద్దరు నాయకుల మధ్య జరిగిన హాస్యభరిత సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

జీ-7 సమావేశం సందర్భంగా నాయకులు గ్రూప్ ఫొటో కోసం ఒకచోట చేరిన సమయంలో ప్రధాని మోదీ, జార్జియా మెలోని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా మెలోని మాట్లాడుతూ, "మిమ్మల్ని మళ్లీ చూడటం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. అనంతరం సరదాగా "ఇన్‌స్టాగ్రామ్‌లో మనమే అత్యంత ప్రసిద్ధ జంట" అని వ్యాఖ్యానించారు. దీనికి ప్రధాని మోదీ చిరునవ్వుతో స్పందించగా, ఇద్దరి మధ్య జరిగిన ఈ చిన్న సంభాషణ సోషల్ మీడియా వినియోగదారులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 'మెలోడీ' ట్రెండ్‌కు ఇదే మరోసారి ఊతమిచ్చింది. ప్రధాని మోదీ, జార్జియా మెలోని పేర్ల కలయికతో ఏర్పడిన 'మెలోడీ' అనే పదం గత మూడు సంవత్సరాలుగా సోషల్ మీడియాలో విపరీతమైన ఆదరణ పొందుతోంది. ఈ ట్రెండ్ మొదటగా 2023లో దుబాయ్‌లో జరిగిన జూూ28 సదస్సు సందర్భంగా ప్రారంభమైంది. అప్పట్లో మెలోని, ప్రధాని మోదీతో కలిసి దిగిన సెల్ఫీని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ "+శీశీ ఖీతీఱవఅంం ఫ్ జూూ28 చవీవశ్రీశీఎఱ" అని రాశారు. ఆ హ్యాష్‌ట్యాగ్ వెంటనే వైరల్ కావడంతో ప్రపంచవ్యాప్తంగా నెటిజన్లు దానిని ట్రెండ్‌గా మార్చారు.'మెలోడీ' పేరుకు వచ్చిన ప్రజాదరణను దృష్టిలో పెట్టుకుని, రోమ్ పర్యటనలో ప్రధాని మోదీ జార్జియా మెలోనికి 'వీవశ్రీశీఎ' టాఫీల ప్యాకెట్‌ను బహుమతిగా అందించారు. ఆ సందర్భంగా మెలోని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వీడియో కూడా భారీ స్పందన తెచ్చి పెట్టింది. "ప్రధానమంత్రి మోదీ మాకు చాలా రుచికరమైన క్యాండీ తీసుకొచ్చారు" అని మెలోని చెప్పగా, ఇద్దరు నాయకులు నవ్వుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకున్నాయి.ప్రపంచ రాజకీయాల్లో కీలక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్న భారత్-ఇటలీ సంబంధాలకు ఈ స్నేహపూర్వక అనుబంధం కొత్త గుర్తింపును తీసుకొచ్చింది. ప్రతి అంతర్జాతీయ వేదికపై మోదీ-మెలోని కలిసినప్పుడల్లా 'మెలోడీ' ట్రెండ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతోంది. తాజాగా జీ-7 సదస్సులో జరిగిన ఈ సరదా సంభాషణతో 'మెలోడీ' మళ్లీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# రాజు చేసిన ఒక్క తప్పిదం.. జగన్నాథుడి విగ్రహాలకు చేతులు, కాళ్లు లేకుండా పోయాయా?

రాజు చేసిన ఒక్క తప్పిదం.. జగన్నాథుడి విగ్రహాలకు చేతులు, కాళ్లు లేకుండా పోయాయా? పురాణాల్లోని ఆసక్తికర రహస్యం!
నాశీతీస ఙీఖ్రొఖఅఖ్ఫ్ర క్ఖశీతీఎ: ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోని విగ్రహాలు ఎందుకు అసంపూర్ణంగా కనిపిస్తాయి? విశ్వకర్మ, ఇంద్రద్యుమ్న మహారాజు, 21 రోజుల షరతు వెనుక ఉన్న అద్భుతమైన పురాణ గాథ ఏమిటి? జగన్నాథుడి ప్రత్యేక రూపం వెనుక దాగిన దైవ రహస్యాన్ని తెలుసుకోండి. భారతదేశంలోని పవిత్ర చార్ ధామ్ క్షేత్రాల్లో ఒకటైన ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శ్రీకృష్ణుడు 'జగన్నాథుడు (జగత్తుకు నాథుడు)' రూపంలో కొలువై ఉంటాడు. గర్భగుడిలో జగన్నాథుడితో పాటు ఆయన అన్న 'బలభద్రుడు'(బలరాముడు), సోదరి సుభద్రాదేవి భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఆలయంలోని విగ్రహాలు సాధారణ దేవతా మూర్తుల్లా కాకుండా చేతులు, కాళ్లు స్పష్టంగా లేకుండా అసంపూర్ణంగా కనిపించడం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అయితే, ఆ రూపం వెనుక ఒక అద్భుతమైన పురాణ గాథ దాగి ఉంది.




వైభవంగా జరిగే జగన్నాథ రథయాత్ర

ప్రతి సంవత్సరం ఆషాఢ మాస శుక్ల పక్షంలో నిర్వహించే 'జగన్నాథ రథయాత్ర' ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. 2026లో ఈ మహోత్సవం 'జూలై 16న ప్రారంభమై జూలై 24 వరకు' కొనసాగనుంది. ఈ సందర్భంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి మూడు భారీ రథాలపై పూరీ ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి బయలుదేరుతారు. ఈ దివ్య యాత్రను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీకి చేరుకుంటారు.

అసంపూర్ణ విగ్రహాల వెనుక ఉన్న పురాణ కథ

పురాణాల ప్రకారం, మాలవ దేశాన్ని పాలించిన ఇంద్రద్యుమ్న మహారాజు జగన్నాథుని కోసం ఒక గొప్ప ఆలయాన్ని నిర్మించాడు. అనంతరం దేవతా విగ్రహాలను చెక్కించేందుకు సిద్ధమయ్యాడు. ఆ సమయంలో దేవ శిల్పి 'విశ్వకర్మ' ఒక వృద్ధ శిల్పి రూపంలో రాజు వద్దకు వచ్చి, తాను విగ్రహాలను తయారు చేస్తానని చెప్పాడు.
అయితే, ఆయన ఒక కఠినమైన షరతు పెట్టాడు. "నేను 21 రోజుల్లో విగ్రహాలను పూర్తి చేస్తాను. కానీ ఆ సమయంలో నేను పని చేసే గది తలుపులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ తెరవకూడదు" అని.రాజు ఆ షరతుకు అంగీకరించాడు. మొదటి కొన్ని రోజులు గది లోపల నుంచి ఉలి, సుత్తుల శబ్దాలు నిరంతరం వినిపించాయి. కానీ కొద్ది రోజుల తర్వాత ఆ శబ్దాలు అకస్మాత్తుగా ఆగిపోయాయి.

రాజు చేసిన ఒక తప్పిదం

లోపల ఉన్న వృద్ధ శిల్పికి ఏదైనా ప్రమాదం జరిగిందేమోనన్న ఆందోళనతో పాటు, పని ఎంతవరకు వచ్చిందో తెలుసుకోవాలన్న కుతూహలం రాజును వెంటాడింది. చివరికి 21 రోజులు పూర్తికాకముందే ఆయన తలుపు తెరిపించాడు.
తలుపు తెరిచిన వెంటనే అక్కడ ఉన్న వృద్ధ శిల్పి కనిపించలేదు. అదే సమయంలో జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి విగ్రహాలు పూర్తిగా చెక్కబడకుండానే నిలిచిపోయినట్లు రాజు గమనించాడు. వాటికి చేతులు, కాళ్లు పూర్తిగా రూపుదాల్చలేదు.
తాను చేసిన తొందరపాటు నిర్ణయానికి రాజు తీవ్రంగా పశ్చాత్తాపపడ్డాడు. అయితే, ఆ సమయంలో ఒక దివ్య అశరీరవాణి వినిపించి, "ఇది నా సంకల్పమే. ఈ రూపంలోనే నన్ను ప్రతిష్ఠించి పూజించాలి" అని ఆదేశించిందని పురాణాలు చెబుతున్నాయి.

భక్తులకు ఈ కథ చెప్పే సందేశం

అప్పటి నుంచి జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి అదే అసంపూర్ణ రూపంలో పూజలు అందుకుంటున్నారు. ఈ రూపం ద్వారా భగవంతుడు శరీర సంపూర్ణతను కాదు, భక్తి సంపూర్ణతను చూస్తాడనే సందేశం దాగి ఉందని ఆధ్యాత్మిక పండితులు భావిస్తారు. అందుకే నేటికీ పూరీ జగన్నాథ ఆలయంలోని ఈ విభిన్నమైన విగ్రహాలు కోట్లాది మంది భక్తులకు భక్తి, విశ్వాసం, దైవ రహస్యాల ప్రతీకగా నిలిచాయి.

1. జగన్నాథుడి విగ్రహాలకు చేతులు, కాళ్లు ఎందుకు లేవు?
పురాణాల ప్రకారం, విశ్వకర్మ 21 రోజుల్లో విగ్రహాలను పూర్తి చేస్తానని చెప్పినా, ఇంద్రద్యుమ్న మహారాజు గడువు ముగియకముందే తలుపు తెరవడంతో పని మధ్యలోనే ఆగిపోయింది. అందుకే విగ్రహాలు అసంపూర్ణ రూపంలో నిలిచిపోయాయని విశ్వసిస్తారు.
2. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి విగ్రహాలను ఎవరు రూపొందించారు?
హిందూ పురాణాల ప్రకారం, దేవతల దివ్య శిల్పి అయిన విశ్వకర్మ వృద్ధ శిల్పి రూపంలో వచ్చి ఈ విగ్రహాలను రూపొందించినట్లు కథనాలు చెబుతున్నాయి.
3. అసంపూర్ణంగా ఉన్నప్పటికీ జగన్నాథుడి విగ్రహాలను ఎందుకు పూజిస్తారు?
ఇది దైవ సంకల్పమని, భగవంతుడు బాహ్య రూపం కంటే భక్తి, విశ్వాసానికే ప్రాధాన్యం ఇస్తాడనే సందేశాన్ని ఈ రూపం సూచిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే శతాబ్దాలుగా అదే రూపంలో పూజలు కొనసాగుతున్నాయి.

# విహారయాత్రకు వెళ్లిన ఏపీకి చెందిన నవ వధువు.. హోమ్‌స్టేలో రక్తపు మడుగులో మృతి

కొత్తగా పెళ్లయిన జంట.. అందంగా ముస్తాబై.. ఆనందంగా ముస్సోరికి చెక్కేసింది. ఓ హోటల్ రూమ్‌లో దిగి మాట ముచ్చట్లలో మునిగి.. మద్యం మత్తులో తేలిపోయింది. కట్ చేస్తే.. తెల్లారేసరికి నవ వధువు రక్తపు మడుగులో శవమై కనిపించింది. రూమ్‌లో ఉన్నది ఇద్దరే. భర్త తనకే పాపం తెలియదంటున్నాడు.. రాధా గాయత్రి ఉ శ్రీచరణ్ ఈ మధ్యే పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు.. ఉల్లాసంగా.. ఉత్సాహంగా విహార యాత్రకు బయలెల్లారు.. అంతలోనే.. రాధా గాయత్రి రక్తపు మడుగులో శవమై కనిపించింది.. ఎవరైనా ఫాలో అయ్యారా..? ప్లాన్ ప్రకారమే కుట్ర పన్నారా..? విహార యాత్ర మాటున జరిగిన అసలు సీనేంటి?
వెకేషన్ కోసం జూన్ 13న ఢిల్లీ నుంచి రిషికేష్ రాధా గాయత్రి ఉ శ్రీ చరణ్.. ఇద్దరి ప్రాపర్ ఏపీలోని విశాఖ. శ్రీ చరణ్ పుణేలోని ఓ ఐటీ కంపెనీలో జాబ్ చేస్తుండగా.. రాధా గాయత్రి ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. వీళ్లిద్దరికి గతేడాది నవంబర్ 8న పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. వెకేషన్ కోసం జూన్ 13న ఢిల్లీ నుంచి రిషికేష్ వెళ్లారు. మరుసటి



రోజు రాత్రి ఆలస్యంగా ముస్సోరీలోని తిప్రీధర్ ఏరియాలోని కియానా హోమ్ స్టేకు చేరుకుని.. అందులోని బ్లిస్ అనే రూమ్‌లో చెక్ ఇన్ అయ్యారు. కట్ చేస్తే.. ఉదయం హోమ్ స్టేలో మహిళ డెడ్‌బాడీ పడి ఉందన్న సమాచారంతో 108తో సహా పోలీసులు స్పాట్‌కి చేరుకున్నారు. అంబులెన్స్ ఫార్మసిస్టు ఆమెను పరీక్షించి అప్పటికే చనిపోయినట్టు కన్‌ఫామ్ చేశాడు.
రక్తపు మడుగులో గాయత్రి
రూమ్‌లో భార్యభర్తలిద్దరూ మద్యం తాగారు. తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించారు. ఉదయం లేచి చూసే సరికి గాయత్రి ఒంటిపై దుస్తులు లేకుండా.. రక్తపు మడుగులో పడి ఉందని పోలీసులకు వివరించాడు శ్రీ చరణ్. భర్త స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు ఉత్తరాఖండ్ పోలీసులు.
అనుకోని ప్రమాదమా? కుట్ర కోణమా?
పెళ్లయి ఏడు నెలలైంది. అంతలోనే ఊహించని దారుణం. అతిగా మద్యం తాగిన కారణంగా ప్రమాదం జరిగిందా? లేదంటే కుట్ర కోణం ఉందా? విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయన్నారు పోలీసులు.
బాధితురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం డెహ్రాడూన్‌లోని కోరనేషన్ ఆస్పత్రికి షిఫ్ట్ చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా పోస్టుమార్టాన్ని ప్రత్యేక ప్యానల్‌తో నిర్వహించాలని.. ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డ్ చేయాలని పోలీసులు సూచించారు. విహార యాత్రకు వెళ్లిన నూతన వధువు.. అనుమానాస్పద స్థితిలో చనిపోవడం.. విశాఖలోని రెండు కుటుంబాల్లో అంతులేని విషాదం నింపింది.

# చిరుతలు తిరిగిన చోటు.. లంబాడీలకు నివాసమై..
# ఇప్పుడు రిచ్ ఏరియాగా ఎలా మారింది? బంజారా హిల్స్ చరిత్ర తెలుసా?

హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ ఒకప్పుడు దట్టమైన అడవి నుండి విలాసవంతమైన ప్రాంతంగా మారిన చరిత్ర అద్భుతం. బంజారా తెగల నివాసం, నిజాం పాలనలో మెహదీ నవాజ్ జంగ్ పాత్ర దీని రూపాంతరానికి కీలకమైంది. నేడు లగ్జరీకి ప్రతీక అయినప్పటికీ, దీని పర్యావరణ వారసత్వం, రాతి కొండలు కనుమరుగవుతున్నాయనే వాస్తవం ప్రకృతి-అభివృద్ధి సమతుల్యతను గుర్తుచేస్తుంది.
నేడు హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన, విలాసవంతమైన ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన బంజారా హిల్స్, ఒకప్పుడు దట్టమైన అడవులు, భారీ రాళ్లు, చిరుత పులులు, ఇతర వన్యప్రాణులతో నిండిన నిర్మానుష్య ప్రాంతంగా ఉండేది. గ్లాస్ భవనాలు, లగ్జరీ కార్లు, సినీ ప్రముఖుల నివాసాలకు నిలయంగా మారిన ఈ ప్రాంతం చరిత్ర దాదాపు 2.5 బిలియన్ సంవత్సరాల నాటి ప్రకృతి వారసత్వంతో ముడిపడి ఉంది. 18వ, 19వ శతాబ్దాల్లో దేశవ్యాప్తంగా సరుకు రవాణా చేసే బంజారాలు లేదా లంబాడీలు ఈ రాతి కొండలపై తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకోవడం ప్రారంభించారు. వారి భారీ ఎద్దుల బండ్ల తాండాలు నగరంలోని ఇరుకైన వీధుల్లోకి ప్రవేశించలేకపోవడంతో, నగర శివార్లలోని ఈ కొండలను ఆశ్రయించేవారు. కాలక్రమేణా ఈ ప్రాంతం బంజారా హిల్స్‌గా గుర్తింపు పొందింది.
1908లో సంభవించిన ఘోర మూసీ వరదల అనంతరం హైదరాబాద్ విస్తరణ ప్రణాళికలు వేగం




పుంజుకున్నాయి. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో నగర అభివృద్ధి కొత్త దిశలో సాగింది. ఈ సమయంలో ప్రకృతి ప్రేమికుడు, ప్రముఖ దాత మెహదీ నవాజ్ జంగ్ బంజారా హిల్స్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. జర్మన్ ఆర్కిటెక్ట్ కార్ల్ వాన్ మోల్ట్-హైన్జ్ సహకారంతో మెహదీ నవాజ్ జంగ్, పురాతన రాళ్లను ధ్వంసం చేయకుండా వాటినే నిర్మాణంలో భాగంగా ఉపయోగిస్తూ "కోహిస్తాన్" అనే ప్రత్యేక నివాసాన్ని నిర్మించారు. ప్రకృతిని కాపాడుతూ నిర్మించిన ఈ గృహం నిజాంను ఆకట్టుకుంది. మొదట ఈ ప్రాంతానికి "మెహదీ హిల్స్" అని పేరు పెట్టాలని భావించిన నిజాంను, ఇక్కడ మొదట నివసించిన బంజారాల గౌరవార్థం "బంజారా హిల్స్" అనే పేరునే కొనసాగించాలని మెహదీ నవాజ్ జంగ్ కోరినట్లు చరిత్ర చెబుతోంది. 1933లో రవీంద్రనాథ్ ఠాగూర్ కోహిస్తాన్‌లో బస చేయడం ఈ ప్రాంత ప్రతిష్ఠను మరింత పెంచింది. అనంతరం స్వాతంత్ర్యం తర్వాత భూముల విలువలు పెరగడంతో బంజారా హిల్స్ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖుల ఇష్టమైన నివాస ప్రాంతంగా రూపాంతరం చెందింది. అయితే అభివృద్ధి మరోవైపు పర్యావరణ నష్టాన్ని కూడా మిగిల్చింది. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన పురాతన గ్రానైట్ రాళ్లు, సహజసిద్ధమైన జల ప్రవాహాలు, వన్యప్రాణుల ఆవాసాలు క్రమంగా కనుమరుగయ్యాయి. ప్రస్తుతం ఆ చారిత్రక ప్రకృతి వారసత్వానికి చెందిన ఆనవాళ్లు ప్రధానంగా ఖదీ= పార్క్‌లో మాత్రమే కనిపిస్తున్నాయి. బంజారా హిల్స్ కథ కేవలం ఒక ప్రాంత అభివృద్ధి గాథ మాత్రమే కాదు; ప్రకృతి, చరిత్ర, నాగరికతల మధ్య సమతుల్యత ఎంత ముఖ్యమో గుర్తు చేసే జీవంతమైన ఉదాహరణగా నిలిచింది.

## చలాన్ కోసం గంటసేపు ఆపిన పోలీసులు.. పరిస్థితి విషమించి వ్యక్తి మృతి..



రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు చలాన్ పేరుతో వాహనాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత ఆసుపత్రికి చేరుకున్న కొద్ది గంటల్లోనే రోగి మరణించడం వివాదానికి దారితీసింది. బాధిత కుటుంబం పోలీసుల నిర్లక్ష్యమే తమ కుటుంబ పెద్ద ప్రాణాలను బలితీసుకుందని ఆరోపిస్తుండగా, సంబంధిత ట్రాఫిక్ అధికారి మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నారు.రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు చలాన్ పేరుతో వాహనాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత ఆసుపత్రికి చేరుకున్న కొద్ది గంటల్లోనే రోగి మరణించడం వివాదానికి దారితీసింది. బాధిత కుటుంబం పోలీసుల నిర్లక్ష్యమే తమ కుటుంబ పెద్ద ప్రాణాలను బలితీసుకుందని ఆరోపిస్తుండగా, సంబంధిత ట్రాఫిక్ అధికారి మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నారు.పీప్లూ ప్రాంతంలోని జావలి గ్రామానికి చెందిన మహేంద్ర యాదవ్ తన తండ్రి శివ్‌జీ లాల్ యాదవ్ మరణానికి ట్రాఫిక్ పోలీసుల వ్యవహారమే కారణమని ఆరోపిస్తూ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశాడు. మహేంద్ర కథనం ప్రకారం, జూన్ 14న తాను తన 50 ఏళ్ల తండ్రితో కలిసి పీప్లూకు వెళ్లిన సమయంలో శివ్‌జీ లాల్ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. ఆయనకు ఇప్పటికే అధిక రక్తపోటు సమస్య ఉండటంతో పరిస్థితి మరింత విషమించింది.దీంతో మహేంద్ర తన పరిచయస్తుడి సహాయంతో తండ్రిని మోటార్‌సైకిల్‌పై కూర్చోబెట్టి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు బయలుదేరాడు. అయితే ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో కంటోన్మెంట్ కూడలి వద్ద ట్రాఫిక్ పోలీసులు వారి బైక్‌ను ఆపినట్లు తెలిపాడు. ఆ సమయంలో బైక్‌పై ముగ్గురు ప్రయాణికులు ఉండగా, డ్రైవర్ హెల్మెట్ ధరించలేదని పోలీసులు గుర్తించారు.
తన తండ్రి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని, వెంటనే ఆసుపత్రికి వెళ్లాల్సి ఉందని పలుమార్లు వివరించినప్పటికీ, విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసు అధికారి రాజ్‌కుమార్ శర్మ స్పందించలేదని మహేంద్ర ఆరోపించాడు. వాహనం నంబర్ నమోదు చేసుకుని తర్వాత చలాన్ జారీ చేయాలని వేడుకున్నా వినిపించుకోలేదని తెలిపాడు. అంతేకాకుండా బైక్ తాళాలు కూడా తమ వద్ద నుంచి తీసుకుని, చలాన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు వాహనాన్ని విడుదల చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఈ క్రమంలో శివ్‌జీ లాల్ ఆరోగ్యం మరింత దిగజారడంతో, ఆయనను పోలీస్ లైన్స్ వెలుపల ఉన్న ఒక వేపచెట్టు కింద పడుకోబెట్టాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దాదాపు గంట తర్వాత రూ.100 జరిమానా చెల్లించిన అనంతరం బైక్‌ను తిరిగి పొందిన వారు మధ్యాహ్నం 12:45 గంటల ప్రాంతంలో జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వైద్యులు ఆయనను పరీక్షించి వెంటనే ఐసీయూలో చేర్చారు. అయినప్పటికీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో చికిత్స పొందుతూ శివ్‌జీ లాల్ మృతి చెందాడు.అయితే ఈ ఆరోపణలను ట్రాఫిక్ పోలీసు అధికారి రాజ్‌కుమార్ శర్మ పూర్తిగా తోసిపుచ్చారు. మోటార్‌సైకిల్‌పై ముగ్గురు ప్రయాణించడం, హెల్మెట్ లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనల కారణంగానే వాహనాన్ని ట్రాఫిక్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు. రోగి పరిస్థితి అత్యవసరంగా కనిపించలేదని, బైక్ తాళాలు స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు.
ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోషన్ మీనా స్పందిస్తూ, తమకు ఇంకా అధికారిక ఫిర్యాదు అందలేదని చెప్పారు. అయితే ఫిర్యాదు అందిన వెంటనే పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి, వాస్తవాల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీయడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ నిబంధనల అమలు ఎలా ఉండాలనే అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## ఒకరు కిడ్నీ.. మరొకరు కాలేయం దానం.. నాన్నకు పునర్జన్మ ప్రసాదించిన ఇద్దరు కూతుళ్లు!

కుమార్తెలు కుటుంబానికి గర్వకారణమని, తల్లిదండ్రులకు అండగా నిలిచే దేవతలని తరచూ చెబుతుంటారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో జరిగిన ఒక సంఘటన ఈ మాటలను అక్షరాలా నిజం చేసింది. ఫాదర్స్ డేకు కేవలం వారం రోజుల ముందు ఇద్దరు కూతుళ్లు తమ తండ్రికి పునర్జన్మ ప్రసాదిస్తూ అపూర్వ త్యాగానికి నిదర్శనంగా నిలిచారు. ఒకరు తన కిడ్నీని, మరొకరు తన కాలేయంలో కొంత భాగాన్ని దానం చేసి తండ్రికి కొత్త జీవితం ప్రసాదించారు.కుమార్తెలు కుటుంబానికి గర్వకారణమని, తల్లిదండ్రులకు అండగా నిలిచే దేవతలని తరచూ చెబుతుంటారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో జరిగిన ఒక సంఘటన ఈ మాటలను అక్షరాలా నిజం చేసింది. ఫాదర్స్ డేకు కేవలం వారం రోజుల ముందు ఇద్దరు కూతుళ్లు తమ తండ్రికి పునర్జన్మ ప్రసాదిస్తూ అపూర్వ త్యాగానికి నిదర్శనంగా నిలిచారు. ఒకరు తన కిడ్నీని, మరొకరు తన కాలేయంలో కొంత భాగాన్ని దానం చేసి తండ్రికి కొత్త జీవితం ప్రసాదించారు.
ఘజియాబాద్‌లోని మోర్టా గ్రామానికి చెందిన 45 ఏళ్ల జయంత్ త్యాగి, గతంలో బీజేపీ సెక్టార్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. సాధారణ జీవితం గడుపుతున్న ఆయన అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వైద్య పరీక్షల్లో ఆయన కాలేయం, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తేలింది. వెంటనే అవయవ మార్పిడి చేయకపోతే ప్రాణాపాయం తప్పదని వైద్యులు కుటుంబ సభ్యులకు స్పష్టం చేశారు.
ఈ వార్త కుటుంబాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసినా, ఆయన ఇద్దరు కుమార్తెలు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇటీవలే బీటెక్ పూర్తి చేసిన పెద్ద కుమార్తె రిషిక త్యాగి తన తండ్రికి ఒక కిడ్నీని దానం చేయాలని నిర్ణయించుకుంది. మరికొన్ని నెలల్లో ఆమె వివాహం జరగబోతోంది. అయినప్పటికీ తన తండ్రి ప్రాణాల కంటే మరేదీ ముఖ్యమేమీ కాదని భావించింది. తన నిర్ణయాన్ని కాబోయే అత్తమామలకు తెలియజేయగా, వారు కూడా ఆమెకు పూర్తి మద్దతు ప్రకటించారు.ఇక బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న చిన్న కుమార్తె ఖుషీ త్యాగి కూడా వెనుకడుగు వేయలేదు. తండ్రిని కాపాడేందుకు తన కాలేయంలో కొంత భాగాన్ని దానం చేయాలని నిర్ణయించింది. కుటుంబ సభ్యులు మొదట్లో వారి ఆరోగ్యం, భవిష్యత్తుపై ఆందోళన చెందినా, "నాన్న ఉంటేనే మా ప్రపంచం ఉంటుంది" అనే కుమార్తెల మాటలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి.నోయిడాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుల బృందం సుదీర్ఘంగా, అత్యంత క్లిష్టంగా సాగిన అవయవ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. పలువురు కుటుంబ సభ్యుల పరీక్షలు నిర్వహించినప్పటికీ, ఇద్దరు కుమార్తెల అవయవాలే సరిపోవడంతో వైద్యులు మార్పిడి ప్రక్రియ చేపట్టారు.ప్రస్తుతం జయంత్ త్యాగి సహా ఆయన ఇద్దరు కుమార్తెలు ఆరోగ్యంగా కోలుకుంటున్నారు. ఈ ఘటన స్థానికంగా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. తండ్రి కోసం తమ శరీరంలోని అవయవాలను దానం చేసి ప్రాణాలను కాపాడిన ఈ ఇద్దరు కుమార్తెల ధైర్యం, ప్రేమ, త్యాగం ప్రతి ఒక్కరినీ కదిలిస్తోంది. ఫాదర్స్ డేకు ముందు తండ్రికి వారు ఇచ్చిన ఈ అపురూపమైన కానుక నిజంగా జీవితాంతం గుర్తుండిపోయే బహుమతిగా నిలిచిపోయింది.

# బైక్‌పై వెళ్లేటప్పుడు ఇవి పెట్టుకుంటున్నారా..?

# జాగ్రత్తగా ఉండాల్సిందే.. లైసెన్స్ రద్దు..!

ట్రాఫిక్ నిబంధనలను కొంతమంది పాటించరు. ఇలాంటివారి వల్ల తొలి వాహనదారులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుంది. ఇక యువకులు అయితే సైలెన్సర్ల శబ్దంతో ప్రజలకు రోడ్లపై ఇబ్బంది కలిగిస్తూ ఉంటారు. ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.



వాహనదారుల భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులు అనేక ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నారు. వీటిని ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ నియమాల పట్ల వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు కూడా చేపడుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడినవారికి జరిమానా విధించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం లాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని పరిస్థితుల్లో బైక్ కూడా సీజ్ చేస్తున్నారు. అయినా కొంతమంది వాహనదారులు మితిమిరీ ప్రవర్తిస్తున్నారు. బైక్ సైలెన్సర్లను తీసేయడం, విపరీతమైన సౌండ్ వచ్చే వాటిని బిగించడం లాంటివి చేస్తున్నారు.

**సైలెన్సర్లు బిగించుకుంటున్నారా..?**

కొంతమంది యువకులు భారీ సౌండ్ వచ్చే సైలెన్సర్లను బిగించుకుని రోడ్లపై ప్రజలు, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇలాటి వికృత చేష్టల వల్ల వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం లాంటివి పెరుగుతున్నాయి. భారీ శబ్దాల వల్ల ప్రజలు భయపడిపోతున్నారు. దీంతో పాటు కొంతమంది బైక్‌లకు హై బీమ్ లైట్లను బిగించుకుంటున్నారు. దీని వల్ల ఎదురుగా వచ్చే వాహనాలదారుల కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనదారులు ఈ లైటింగ్స్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో కంపెనీ వాహనానికి వచ్చే సైలెన్సర్లు కాకుండా వేరేవి బిగించుకోవడం, హై బీమ్ లైట్లను అమర్చుకోవడం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు అవుతుందని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి పనులకు పాల్పడేవారిపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పట్టుబడితే ఇలాంటి వాటిని తొలగించడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేస్తున్నారు.

**మొబైల్ స్టాండ్లు పెట్టుకుంటున్నారా..?**

ఇక కొంతమంది బైక్‌కు మొబైల్ స్టాండ్లు పెట్టుకుంటున్నారు. స్టాండ్లకు మొబైల్ బిగించుకుంటున్నారు. కొంతమంది బైక్‌పై డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డును చూడకుండా మొబైల్ ఫోన్లను చూస్తున్నారు. ఇలాంటి వాటి వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఇలా బైక్ డ్రైవ్ చేయవద్దని పోలీసులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు బైక్‌కు పెట్టుకున్న మొబైల్ స్టాండ్లను పీకేస్తున్నారు. మోడిఫైడ్ సైలెన్సర్లు, హైబీమ్ లైట్లు వాడినా 190 (అఅ) మోటార్ వాహనాల చట్టం 1988 ప్రకారం చర్యలు ఉంటాయి. తొలిసారి పట్టుబడితే రూ.10 వేల జరిమానా లేదా మూడు నెలల జైలుశిక్ష ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్స్ కూడా జప్తు చేస్తారు. రెండోసారి కూడా అదే తప్పు చేస్తే ఆరు నెలల జైలుశిక్ష లేదా రూ.10 వేల ఫైన్ ఉంటుంది. అంతేకాకుండా వాహనాన్ని కూడా సీజ్ చేస్తారు.

# ప్రాంతీయ పార్టీల 'చీలిక'.. కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

# జాతీయ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలివే!



భారత రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రాంతీయ పార్టీల చుట్టూనే చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల్లో తలెత్తుతున్న అసమ్మతి, చీలికలు జాతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్‌కు ఏ మేరకు లాభం చేస్తాయి? బీజేపీకి ఉన్న అవకాశాలేంటి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.భారత రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రాంతీయ పార్టీల చుట్టూనే చర్చ జరుగుతోంది. పలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల్లో తలెత్తుతున్న అసమ్మతి, చీలికలు జాతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్‌కు ఏ మేరకు లాభం చేస్తాయి? బీజేపీకి ఉన్న అవకాశాలేంటి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.దేశ రాజకీయాలను దశాబ్దాలుగా శాసిస్తున్న ప్రాంతీయ పార్టీల భవిష్యత్తుపై మరోసారి తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. ఎన్సీపీ (చీజ్రూ), శివసేన, టీఎంసీ(ుబీజ) వంటి పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల్లో తలెత్తిన అంతర్గత సంక్షోభం, చీలికలు.. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి పోస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**హస్తానికి మళ్లీ పాత రోజులు వస్తాయా?**

గతంలో కాంగ్రెస్ నుంచి విడిపోయిన పార్టీలే ఆయా రాష్ట్రాల్లో హస్తం పార్టీ ఓటు బ్యాంకును దెబ్బతీసి ఎదిగాయి. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి చీలి ప్రాంతీయ పార్టీలుగా ఆవిర్భవించిన పార్టీలు అనేకం కనిపిస్తాయి. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీని ఢీకొట్టాలంటే ప్రాంతీయ పార్టీలు బలహీనపడటం తమకు కలిసొచ్చే అంశమని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. గతంలో కేరళలో లెఫ్ట్ పార్టీలు, తెలంగాణలో బీఆర్ఎస్, కర్ణాటకలో జేడీఎస్ బలహీనపడినప్పుడు కాంగ్రెస్ స్పష్టమైన లాభాన్ని పొందింది. ఇదే ఫార్ములాను ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తోంది.

"ప్రాంతీయ పార్టీల ప్రజాదరణ తగ్గితే, జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌కు మేలు జరిగే అవకాశం ఉంది. కానీ ఇది పూర్తిగా ఆయా రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది." అని సీనియర్ జర్నలిస్ట్ వినోద్ అగ్నిహోత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రాంతీయ పార్టీల బలహీనత కేవలం కాంగ్రెస్‌కే లాభం చేకూరుస్తుందని చెప్పలేం. కొన్నిచోట్ల జాతీయ పార్టీల మధ్య ప్రత్యక్ష పోటీ ఏర్పడినప్పుడు భారతీయ జనతా పార్టీ కూడా బలపడే అవకాశం ఉంది. దీన్ని గుర్తించిన కాంగ్రెస్, అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ప్రాంతీయ పార్టీలను దూరం చేసుకోకుండా.. తమ నాయకత్వాన్ని అంగీకరించేలా చేస్తూ, కూటమిలో 'పెద్దన్న' పాత్ర పోషించేందుకు వ్యూహరచన చేస్తోంది.

**కాంగ్రెస్ స్పందన ఇదే..!**

కాంగ్రెస్‌ను వీడి వెళ్లిన పార్టీలు మళ్లీ విలీనం కావాలనుకుంటే స్వాగతిస్తామని పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి ఇప్పటికే ప్రకటించడం వెనుక వ్యూహాత్మక ఆలోచన ఉంది. "ప్రతి పార్టీ మొదట తనను తాను బలోపేతం చేసుకోవడానికే ప్రయత్నిస్తుంది, కాంగ్రెస్ కూడా అదే చేస్తుంది. కానీ బీజేపీ తరహాలో మిత్రపక్షాలను మోసం చేసే రాజకీయం మేము చేయం, దానికి బీహారే నిదర్శనం." అని కాంగ్రెస్ ప్రతినిధి రాగిణి నాయక్ అన్నారు.ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీతో కూటమిని కొనసాగించే దిశగా అడుగులు వేయడం ద్వారా, ప్రాంతీయ పార్టీలను పూర్తిగా పక్కన పెట్టే ఉద్దేశం లేదని కాంగ్రెస్ సంకేతాలు ఇస్తోంది. ఏది ఏమైనా, ప్రాంతీయ పార్టీల అంతర్గత సంక్షోభాన్ని కాంగ్రెస్ తన పునరుజ్జీవనానికి ఎంతవరకు వాడుకుంటుందనేది రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## పెళ్లి సందడిలో పెను విషాదం.. ఒకే

## ప్రమాదంలో ఆరుగురు మహిళల దుర్మరణం..!



ఉత్తరప్రదేశ్‌లోని బుడౌన్ జిల్లాలో ఒక ఘోర సంఘటన జరిగింది. పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఆరుగురు మహిళలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రిలో చేర్చారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై కూడా వారు దర్యాప్తు ప్రారంభించారు.

ఉత్తరప్రదేశ్‌లోని బుడౌన్ జిల్లాలో ఒక ఘోర సంఘటన జరిగింది. పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఆరుగురు మహిళలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రిలో చేర్చారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై కూడా వారు దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బదౌన్-మధుర రహదారిపై ఉఝాని పోలీస్ స్టేషన్ పరిధిలోని బుట్ల గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గథౌనా గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకలో భాగంగా నిర్వహించే సంప్రదాయ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మహిళలు ఈ-రిక్షాలో బయలుదేరారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఈ-రిక్షాను ఢీకొట్టింది.ప్రమాదం తీవ్రతకు ఈ-రిక్షా పూర్తిగా ధ్వంసమైంది. ఐదుగురు మహిళలు ఘటనాస్థలంలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన నలుగురిని వెంటనే బదౌన్ ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ మృతి చెందడంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరో ముగ్గురు మహిళల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదంలో మరణించిన మహిళల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

సమాచారం అందుకున్న జిల్లా మేజిస్ట్రేట్ అవ్నీష్ కుమార్ రాయ్, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అంకితా శర్మ వెంటనే ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారి పరిస్థితిని పరిశీలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బరేలీ రేంజ్ డీఐజీ అజయ్ కుమార్ సాహ్నీ కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరించారు.ఈ విషాద ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని ప్రార్థించారు.

## శివసేనలో మరో సంక్షోభం.. ఉద్ధవ్ థాకరే

## శిబిరంలో తిరుగుబాటు..?



మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ పరిణామం నిజమైతే, 2022లో జరిగిన పార్టీ చీలిక తర్వాత ఉద్ధవ్ థాకరేకు ఇది మరో పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది.మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ పరిణామం నిజమైతే, 2022లో జరిగిన పార్టీ చీలిక తర్వాత ఉద్ధవ్ థాకరేకు ఇది మరో పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది.పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్న ఎంపీలుగా సంజయ్ జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, నగేష్ పాటిల్ అస్తికర్, ఓంరాజే నింబాల్కర్, భౌసాహెబ్ వాక్‌చౌరే, సంజయ్ దిన పాటిల్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరు షిండే వర్గంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో శివసేన (యూబీటీ) కీలక నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీని వీడాలనుకునే ఎంపీలు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలని సవాల్ విసిరారు. "ఈ ఎంపీల గెలుపు వెనుక ఉద్ధవ్ థాకరే నాయకత్వం, శివసేన కార్యకర్తల కృషి ఉంది. పార్టీని వీడాలనుకుంటే ముందుగా రాజీనామా చేసి వెళ్లాలి" అని రౌత్ స్పష్టం చేశారు.అదే సమయంలో 2022లో జరిగినట్లే మరోసారి శివసేనలో చీలిక సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అయితే మహారాష్ట్ర ప్రజలు, శివసేన కార్యకర్తలు అలాంటి ప్రయత్నాలను సహించబోరని హెచ్చరించారు. పార్టీ ఎంపీలను భారీ మొత్తాల డబ్బుతో ప్రలోభపెడుతున్నారని కూడా సంజయ్ రౌత్ ఆరోపించారు. కొంతమంది ఎంపీలను రూ.15 కోట్ల వరకు ఆఫర్ చేసి పార్టీ మార్పుకు ప్రోత్సహిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.రౌత్ నిర్వహించిన మీడియా సమావేశానికి శివసేన (యూబీటీ)కి చెందిన తొమ్మిది మంది లోక్‌సభ సభ్యుల్లో కేవలం అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజభౌ వాజే మాత్రమే హాజరుకావడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. మిగిలిన ఎంపీల గైర్హాజరీ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. ఇదిలా ఉంటే, తిరుగుబాటు వార్తలపై శివసేన (యూబీటీ) వద్ద ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని రౌత్ పేర్కొన్నారు. అయితే పార్టీని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ పరిణామాలు మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లాలో విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**- కలెక్టర్ ను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారులు**





:జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లాలో విజయవంతంగా రెండేళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ద

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**





క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

రాయికల్ మండలంలోని వద్దే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డెర కాలనీ (శివాజీనగర్) గ్రామంలో మంగళవారం డిజిటల్ మొబైల్ ఎక్స్-రే యంత్రం ద్వారా ప్రత్యేక క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక డిజిటల్ మొబైల్ ఎక్స్-రే సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సులభంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.దగ్గు రెండు వారాలకుపైగా కొనసాగడం, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు.ఈ శిబిరంలో సుమారు 60 మందికి ఎక్స్-రే మరియు క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బోదాసు రాజేష్, ఏఎంఓ సత్యనారాయణ, పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, మురళీధర్, శ్రీనివాస్, డిపిపిఎం హరీష్, ఎస్టీఎస్ ఇమ్రాన్, రేడియోగ్రాఫర్లు వికాస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కూతురు ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన లింగంపేట సర్పంచ్




భీమరం మండలం ఈదుల లింగంపేట గ్రామ సర్పంచ్ అందరికన్నా ఒక్క అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఉద్దేశంతో గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామంలోని చదువుకునే పిల్లల్లో ప్రైవేట్ స్కూలుకు పంపవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామాల్లోని చదువుకునే పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని అనుకున్నది ఆలస్యమే లేకుండా పాఠశాలలు తెరుచుకోగానే వెంటనే తమ కూతురుని తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నారు.సర్పంచ్ సుప్రియ మాట్లాడుతూ గ్రామస్తులందరూ తమ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని అన్నారు
ఇలాగే అందరు కూడా ఆలోచించి సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు , వార్డు సభ్యులు గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే బాగుంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే సర్పంచ్ సుప్రియను పలువురు రాజకీయ నాయకులు గ్రామస్తులు అభినందించారు.

# 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తి... జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్








**100 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేసి**

**రైతులకు రూ.1,238 కోట్ల చెల్లింపులు**

**రానున్న ఖరీఫ్‌లో 2 లక్షల ఎకరాల్లో**

**సన్నబియ్యం సాగుపై అవగాహన కార్యక్రమాలు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లాలో 99 రోజుల కార్యక్రమం ధాన్యము కొనుగోల అంశంపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 6న జిల్లాలోని 385 గ్రామాలు, 100కు పైగా మున్సిపల్ వార్డుల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రారంభంలో పరిశుభ్రత కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో చేపట్టి సుమారు 10 వేల పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్లను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య అవగాహన వారాన్ని నిర్వహించి ఎయిడ్స్, క్షయవ్యాధి, సీజనల్ వ్యాధులు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పోలీసు శాఖ సమన్వయంతో "అరైవ్ అలైవ్" రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.సంక్షేమ వారోత్సవాల్లో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీతో పాటు 1,500 ఇందిరమ్మ ఇళ్ల గృహజ్యోతి ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు జిల్లాలోని పాఠశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 10 నాటికి కొనుగోళ్లు పూర్తి చేసి, జూన్ 11 నాటికి రైతులందరికీ చెల్లింపులు పూర్తిచేసినట్లు చెప్పారు. కేవలం 45 రోజుల్లో 85,616 మంది రైతుల నుంచి 5,19,156 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రూ.1,238 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.రానున్న ఖరీఫ్ సీజన్‌లో కనీసం 2 లక్షల ఎకరాల్లో సన్నబియ్యం సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో కేంద్రియ విద్యాలయానికి భూమి కేటాయించడంతో పాటు ధర్మపురి, జగిత్యాలలో యంగ్ ఇండియా పాఠశాలల కోసం స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను గుర్తించడం పూర్తయ్యిందని, బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 18 కొత్త ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన పోష్ (గూూం) చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తడి చెత్తఉపొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజల్లో చైతన్యం కల్పించినట్లు చెప్పారు.జిల్లాకు ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే మొక్కల నాటకం కార్యక్రమాన్ని చేపట్టి, అన్ని శాఖలకు కేటాయించిన లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

## మెట్ పెల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు.నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.

ఈ సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ నీత , రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఆత్మహత్యలు: బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, పేపర్ లీకేజీల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై తనువు చాలించిన పలువురు విద్యార్థుల కుటుంబాలను ఆయన ఇటీవల పరామర్శించారు. ఆయా కుటుంబాలన్నీ ప్రస్తుతం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, వ్యవస్థలోని లోపాలకు తమ పిల్లలు బలికావడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధిత కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని ఆయన కోరారు. భవిష్యత్తులో మరే విద్యార్థి కూడా ఇటువంటి నిస్సహాయ స్థితికి గురికాకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవస్థలోని లోపాల వల్ల విద్యార్థుల జీవితాలు బలికావడం అత్యంత విషాదకరమని, దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.నాగ్‌పూర్‌లో ఆత్మహత్యకు పాల్పడిన నీట్ విద్యార్థిని ఆకాంక్ష చతుర్వేది కుటుంబాన్ని అభిజీత్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. భవిష్యత్తులో మరే విద్యార్థి ఇటువంటి దుస్థితికి గురికాకుండా చూడాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ యువతకు స్ఫూర్తి దాయకం

# దక్షిణాఫ్రికాలో జగిత్యాల బిడ్డకు అరుదైన గౌరవం

### - వింటర్ హీరో'గా గుర్రాల నాగరాజు ఎంపిక



దక్షిణాఫ్రికాలో ప్రముఖ బ్రాండ్ అయిన హాల్స్ సంస్థ సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా కొంతమందిని వింటర్ హీరో గా ఎంపిక చేసింది. ఈ ప్రతిష్టాత్మక జాబితాలో భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తిగా తెలంగాణ బిడ్డ గుర్రాల నాగరాజు చోటు దక్కించుకోవడం తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. గత 18 సంవత్సరాలుగా దక్షిణాఫ్రికాలో స్థిరపడి, సమాజ సేవలో నిబద్ధతతో పని చేస్తూ నాగరాజు అనేక సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో వేలాది మందికి ఆహార సహాయం అందించడం, అత్యవసర పరిస్థితుల్లో తెలుగు ప్రజలకు సహాయం చేయడం, పేదలు, అనాథలు, మానసిక వికలాంగులకు చేయూతనివ్వడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దక్షిణాఫ్రికాలో భారతీయ మరియు తెలుగు సమాజ అభివృద్ధి కోసం కమ్యూనిటీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందుండి స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. మహిళల సాధికారత కోసం మహిళా కిట్ల పంపిణీ, పోలీస్ స్టేషన్లలో బ్లాంకెట్ డ్రైవ్‌లు, సీఎం రిలీఫ్ ఫండ్‌కు సహాయ కార్యక్రమాలు, అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాల్లో ఆయన భాగస్వామ్యం అందించారు.

ప్రస్తుతం జె ఎన్ ఎస్ క్లౌడ్ సొల్యూషన్ సంస్థ వ్యవస్థాపకుడిగా, అలాగే అప్ లిఫ్ట్ ఎ చైల్డ్ సౌత్ ఆఫ్రికా డైరెక్టర్ గా సేవలందిస్తూ సాంకేతిక రంగంలోనూ, సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. హాల్స్ సంస్థ అందించిన గుర్తింపు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా విదేశాల్లో తెలంగాణ పేరు ప్రతిష్టలను చాటుతున్న ప్రతి తెలుగు వ్యక్తికి దక్కిన గౌరవంగా భావిస్తున్నారు.

జగిత్యాల నేల నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు అంతర్జాతీయ స్థాయిలో సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలవడం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకం. విద్య, కృషి, సేవాభావం ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా గుర్తింపు సాధించవచ్చని గుర్రాల నాగరాజు మరోసారి నిరూపించారు.

# మెట్ పెల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### నిర్మాణంలో ఉన్న నూతన భవన పనుల పురోగతి పరిశీలన







మెట్ పెల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు మరియు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా ఆసుపత్రి కో- ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు: సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

ఇలాంటి నేరస్థులను జైల్లో ఉంచడమే సమాజానికి శ్రేయస్కరం అని వ్యాఖ్య

సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల సంపదను దోచుకునే 'పరాన్నజీవులు' అని, వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీంకోర్టు బుధవారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక సైబర్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తనపై వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విచారించాలని కోరుతూ నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టులను ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. "మీలాంటి వారు పరాన్నజీవులు. అమాయక మదుపరుల నుంచి సొమ్ము వసూలు చేసి వారిని వంచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల విషయంలో మేము అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది" అని విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ తరహా నేరగాళ్లు తమిళనాడు నుంచి జమ్మూకశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రకృతిపై మనిషి దాడి.. భావితరాలకు నీటి గండం.. మనం మారుదామా? లేక అంతమవుదామా?

తెలుగు రాష్ట్రాల్లో నేడు ఎండలు మండుతున్నాయి, అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీనికి కారణం ప్రకృతి వైపరీత్యం అనుకుంటే మనం పొరబడినట్లే. ఇది ముమ్మాటికీ మనిషి చేస్తున్న స్వయంకృత అపరాధం. అభివృద్ధి పేరుతో మనం చేస్తున్న వినాశనం ఇప్పుడు మన ఉనికినే ప్రశ్నిస్తోంది.

**నీరు.. ఇప్పుడు ఒక ఖరీదైన సరుకు!**

ఒకప్పుడు బాటసారులకు చలివేంద్రాలు పెట్టి నీళ్లు పోసిన సంస్కృతి మనది. కానీ నేడు తాగే నీరు బాటిళ్లలో బందీ అయిపోయింది. కార్పొరేట్ శక్తులు నీటిని ఒక వ్యాపార వస్తువుగా మార్చేశాయి. సామాన్యుడు కూడా ప్రతి లీటరు నీటిని కొనుక్కోవాల్సిన దుస్థితికి రావడానికి కారణం మన సహజ వనరుల వినాశనమే.

**కబ్జాల కోరల్లో చెరువులు – ప్లాట్ల పేరిట విధ్వంసం**

గ్రామాల్లో ఒకప్పుడు ఊరికి ప్రాణం పోసే చెరువులు నేడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. స్థానిక నాయకులు, భూస్వాములు ప్లాట్ల పేరుతో చెరువులను కబ్జా చేసి, నీటి నిల్వ లేకుండా చేస్తున్నారు. దీనివల్ల:భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.వర్షం పడితే నీరు వెళ్లే దారి లేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి.

**కొండల విధ్వంసం – అడవి బాట పట్టిన మృగాలు**

గ్రెనైట్ మరియు క్వారీల పేరుతో కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికివేయడం వల్ల వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి గ్రామాల్లోకి వస్తున్నాయి. కొండలు లేకపోవడం వల్ల మేఘాలను అడ్డుకునే శక్తి తగ్గి, వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. అందుకే మనం వింతైన వాతావరణ పరిస్థితులను E□treme Weather చూస్తున్నాం.

**సిమెంట్ కాంక్రీట్ అడవులు – పెరిగిపోతున్న వేడి**

ప్రతి గ్రామంలోనూ ఇప్పుడు పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. సిమెంట్ రోడ్ల వాడకం పెరిగిపోయింది. సిమెంట్ రోడ్లు వేడిని పట్టి ఉంచుతాయి, దీనివల్ల భూమి వేడెక్కి (+శ్రీశీమ్ఖశ్రీ ఔఖితీఎఱఅస్త్ర) పొల్యూషన్ పెరిగిపోతోంది. చెట్లు లేకపోవడం వల్ల గాలిలో ఆక్సిజన్ తగ్గి, కార్బన్-డై-ఆక్సైడ్ పెరిగి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి.

**బావుల నుంచి బోర్ల దాకా..**

గతంలో ప్రతి గ్రామంలోనూ నూతులు (బావులు) ఉండేవి. అవి భూమికి ఊపిరితిత్తుల వంటివి. కానీ నేడు కేవలం బోర్లు మాత్రమే కనిపిస్తున్నాయి. వేల అడుగుల లోతుకు బోర్ల ద్వారా నీటిని తోడేయడం వల్ల భూమి లోపల ఖాళీలు ఏర్పడి, భవిష్యత్తులో భూకంపాలు వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉంది.




**ముగింపు..! :**

"ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది." ఇప్పటికైనా మన గ్రామాల్లో చెరువులను రక్షించుకుందాం, విచ్చలవిడిగా చెట్లను నాటుదాం. సిమెంట్ రోడ్ల కంటే పచ్చని చెట్లే మన ప్రాణవాయువు అని గుర్తిద్దాం. మన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేస్తే, రాబోయే తరాలకు మనం ఇచ్చేది ఆస్తులు కాదు.. శ్మశానాలు మాత్రమే.. మనుషులు గా ఆలోచిద్దాం.. పకృతి ని కాపాడుకుందాం.

# ప్రధానమంత్రి వికసిత్ భారత్ 12 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా మేధావుల సదస్సు



:జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై అనూప్ రావు రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేధావుల సదస్సు కార్యక్రమంన్ని విజవంతం చెయ్యాలని బీజేపీ కుటుంబ సభ్యులశీదరూ ఈనెల 18 న కోరుట్ల కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో సాయంత్రం నిర్వహించనున్న కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మరియు సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరవుతున్నారు ఇట్టి కార్యక్రమనికి వైద్యులు, న్యాయవాదులు, ఇంజనిర్స్, సామాజిక సేవకులు వివిధ కుల సంఘాల నాయకులు అన్ని ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యం మరియు రిటైర్డ్ గౌర్నమెంట్ ఎంప్లేయిస్ ఆర్టీసీ కార్మికులు మరియు కోరుట్ల పట్టణ ప్రజలు మరియు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయలని మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ ,మాజీ కౌన్సిలర్ , పట్టణ కమిటీ సభ్యులు, అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు,అందరు హాజరై ఇట్టి సభను విజయవంతం చేయగలరాని కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మి నారాయణ పత్రిక సమావేశం లో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జగిత్యాల జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గిన్నెల శ్రీకాంత్ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, కలాల సాయి చందు, తులసి కృష్ణ ,బెక్కం అశోక్ , తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ , మైదం సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ , ఉప్పులూరి రాఘవులు ,బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్ బాల్క ప్రేమ్ సాగర్ మరియు బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు

# కేరళలో షిగెల్లా కలకలం

## - నెలరోజుల్లో 70 కేసులు- ఎన్నికల కోడ్ వల్లే వ్యాప్తి పెరిగిందన్న మంత్రి!

కేరళలో షిగెల్లా వ్యాధి వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. జూన్ నెలలోనే 70 కేసులు నమోదవగా, మొత్తం మరణాల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో వైరల్, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య మంత్రి కె. మురళీధరన్ మంగళవారం వెల్లడించారు.

మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 146 షిగెల్లా కేసులు నమోదయ్యాయి. వీటిలో ఒక మరణం మార్చిలో సంభవించగా, మిగిలిన నాలుగు మరణాలు జూన్ నెలలో చోటుచేసుకున్నాయి. ఇటీవల కేసులు ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. షిగెల్లా వ్యాప్తితో పాటు నిపా వైరస్ ముప్పును కూడా ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.ఎస్. లాల్ అధ్యక్షతన హైపవర్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై పరిస్థితిని సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు అందిస్తుందని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి అంటువ్యాధులను శాశ్వతంగా నివారించే మార్గాలపై కూడా ఈ కమిటీ అధ్యయనం చేయనుందని తెలిపారు. నిపా వైరస్ పరిస్థితిపై స్పందించిన మంత్రి, ప్రస్తుతం ఒకరికి మాత్రమే పాజిటివ్ నిర్ధరణ అయిందన్నారు. అనుమానితుల నుంచి సేకరించిన 38కుపైగా నమూనాల్లో మిగిలినవన్నీ నెగెటివ్ వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వ్యక్తి వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. గత అనుభవాల ఆధారంగా ఈ ఏడాది కూడా నిపా వ్యాప్తిని సమర్థంగా అడ్డుకుంటామని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, షిగెల్లా కేసులు పెరగడానికి ఎన్నికల కోడ్ కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆలస్యమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కొత్త ప్రజాప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారని, వారిలో చాలామంది కొత్తవారేనని చెప్పారు. అనంతరం అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ప్రీ-మాన్సూన్ శుభ్రత కార్యక్రమాలు సక్రమంగా జరగలేదన్నారు. దీనిని ఎవరి వ్యక్తిగత వైఫల్యంగా చూడలేమని, వ్యవస్థాపరమైన జాప్యంగా పరిగణించాలని తెలిపారు. అయితే ఇప్పుడు క్షేత్రస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అపరిశుభ్రంగా నిర్వహిస్తున్న రోడ్డుపక్క ఆహార కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, తినుబండారాల దుకాణాలను మూసివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్యాకేజ్డ్ మినరల్ వాటర్ తయారీ సంస్థలపైనా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. కొన్ని చోట్ల సాధారణ నీటిని సిరంజీల సాయంతో బాటిళ్లలోకి నింపుతున్నట్లు సమాచారం అందిందని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాధుల నియంత్రణ కోసం శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యాక్షన్ కమిటీతో పాటు జిల్లా స్థాయిలో అవుట్‌బ్రేక్ మానిటరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు, రాపిడ్ రెస్పాన్స్ బృందాలు కలిసి స్థానిక పరిస్థితులను పర్యవేక్షిస్తాయి. పంచాయతీ స్థాయిలో కూడా అప్రమత్త చర్యలు చేపడతాయి. ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆరోగ్య సేవల డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్ ఈ వ్యవస్థను సమన్వయం చేయనున్నారు. ఇక కన్నూర్ జిల్లాలోని మొకేరి గ్రామపంచాయతీలో సోమవారం రెండు షిగెల్లా కేసులు నమోదయ్యాయి. నాలుగు, ఎనిమిదేళ్ల వయస్సు గల ఇద్దరు బాలురకు ఈ వ్యాధి నిర్ధరణ అయింది. దీంతో రాపిడ్ రెస్పాన్స్ బృందం అక్కడ సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. విరేచనాల కారణంగా పాఠశాలలకు హాజరు కాకుండా ఉన్న విద్యార్థులు ఎవరైనా ఉన్నారా అనే అంశంపై విచారణ చేపట్టింది. ప్రస్తుతం బాధిత చిన్నారుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

వ్యాధి లక్షణాలేంటి?

వ్యాధి వ్యాప్తి మూలాలను గుర్తించేందుకు ఆరోగ్యశాఖ దర్యాప్తు చేపట్టింది. కలుషితమైన తాగునీరు, అపరిశుభ్రమైన ఆహారం, చేతుల పరిశుభ్రత లేకపోవడం వల్ల షిగెల్లా వ్యాపిస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కేసీ సచిన్ తెలిపారు. షిగెల్లా అనేది మనుషుల్లో పేగు సంబంధిత ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే బ్యాక్టీరియా. కలుషిత ఆహారం, నీరు లేదా బాధితులతో సన్నిహిత సంబంధాల ద్వారా ఇది వ్యాపిస్తుంది. అపరిశుభ్ర పరిస్థితుల్లో వ్యాధి వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఆ వ్యాధి లక్షణాల్లో విరేచనాలు, కొన్ని సందర్భాల్లో రక్తం లేదా శ్లేష్మంతో కూడిన మల విసర్జన, కడుపునొప్పి, జ్వరం, వాంతులు, వికారం ప్రధానమైనవి. బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించిన ఒకటి నుంచి మూడు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మల పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధరిస్తారు.

చికిత్సలో భాగంగా శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భాల్లో వైద్యుల సూచన మేరకు యాంటీబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. వ్యాధి నివారణకు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి. మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి. ఆహారాన్ని బాగా ఉడికించి తీసుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా షిగెల్లా వంటి అంటువ్యాధులను నివారించవచ్చని ఆరోగ్యశాఖ సూచించింది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



## రైల్వే స్టేషన్లలో ఉచిత వెయిటింగ్ రూమ్స్.. ఎన్ని గంటల వరకు ఉండొచ్చంటే..?



రైల్వేశాఖ ప్రయాణికుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. ఉచిత వెయిటింగ్ హాల్స్‌ను అందుబాటులోకి తెస్తోంది. రిజర్వేషన్ లేదా ఆర్ఏసీ టికెట్ ఉన్న ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు. ప్రధాన స్టేషన్లలో ఈ హాల్స్ అందుబాటులో ఉంటున్నాయి. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.దేశంలో ప్రయాణికుల కోసం రైల్వేశాఖ అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. రైలు ప్రయాణం చేసే సమయంలో చాలాసార్లు రైలు రావడం ఆలస్యమవుతుంది. ఇలాంటి సమయంలో ఫ్లాట్ ఫామ్ మీద ఎక్కువసేపు నిల్చోని ఉండటం కష్టం. ఇక గర్భిణులు, పిల్లలు, వృద్ధులకు ఇలాంటి సమయంలో ఇబ్బందికరంగా ఉంటుంది. దీంతో ప్రయాణికుల సౌకర్యార్థం చాలా స్టేషన్లలో వెయిటింగ్ రూమ్‌లను రైల్వేశాఖ అందుబాటులోకి తెచ్చింది.

తాము ప్రయాణించాల్సిన రైళ్ల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. మీ వద్ద కన్ఫర్మ్ లేదా ఆర్ఏసీ టిక్కెట్ ఉంటే రైల్వే స్టేషన్ వెయిటింగ్ రూమ్‌న ఉపయోగించుకోవచ్చు. ట్రైన్ వచ్చే సమయానికి సురక్షితమైన వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి వెయిటింగ్ రూమ్స్ ఉపయోగపడతాయి.రైల్వే నిబంధనల ప్రకారం ధృవీకరించబడిన లేదా ఆర్ఏసీ టిక్కెట్ ఉన్నవారు తమ రైలు బయలుదేరే సమయానికి సుమారు రెండు గంటల ముందు వెయిటింగ్ రూమ్‌లోకి ప్రవేశించవచ్చు. కొన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో నాలుగు గంటల ముందు కూడా వెళ్లవచ్చు. ఒకవేళ రైలు రాత్రి ఆలస్యంగా లేదా తెల్లవారుజామున ఉంటే చాలా స్టేషన్లు ప్రయాణీకులను రాత్రంతా వెయిటింగ్ రూమ్‌లో ఉండటానికి కూడా అనుమతిస్తాయి.

ప్రయాణం ముగిసిన తర్వాత ఉండొచ్చా..?

రైలు దిగిన తర్వాత కూడా వెయిటింగ్ రూమ్‌ను ఉపయోగించుకోవచ్చు. గమ్యస్థాన స్టేషన్‌కు చేరుకున్న తర్వాత సుమారు రెండు గంటల పాటు వెయిటింగ్ రూమ్‌లో ఉండటానికి అనుమతి ఇస్తారు. ఈ సమయంలో ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవచ్చు తీసుకోవచ్చు. స్టేషన్ నుండి బయలుదేరడానికి సమయం అవసరమైన వారికి ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇక స్లీపర్, ఏసీ ప్రయాణికులకు ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. 3ఏజ, 2ఏజ, లేదా 1ఏజ కన్ఫర్మ్ లేదా =ూజ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు కూడా అనేక స్టేషన్లలో ఎయిర్ కండిషన్డ్ వెయిటింగ్ రూమ్‌లను ఉపయోగించుకోవచ్చు.

# వ్యాపారం

## రీఫండ్ అమౌంట్లో రూ.5 తగ్గించిన రైల్వేస్.. ఊహించని షాకిచ్చిన కోర్టు! ప్రయాణికుడికి భారీ నష్టపరిహారం



పంజాబ్‌లోని లుధియానా వినియోగదారుల కమిషన్ భారతీయ రైల్వేలకు రూ.10,000 జరిమానా విధించింది. రద్దు చేసిన టిక్కెట్‌పై రావాల్సిన రీఫండ్‌లో రూ.5 తక్కువగా చెల్లించినందుకు ఒక ప్రయాణికుడు ఫిర్యాదు చేశాడు. దీనిని 'సేవా లోపం', 'అన్యాయ వాణిజ్య పద్ధతి'గా కమిషన్ తేల్చి, రూ.5 రీఫండ్‌తో పాటు పరిహారంగా రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది, వినియోగదారుల హక్కులకు ప్రాధాన్యతనిచ్చింది.
భారతీయ రైల్వేలకు గట్టి హెచ్చరిక జారీ చేసింది. క్యాన్సెల్ టిక్కెట్‌పై రావాల్సిన రీఫండ్‌లో రూ.5 తక్కువగా చెల్లించిన వ్యవహారంలో, ఆ రూ.5ను తిరిగి ఇవ్వడంతో పాటు రూ.10,000 ఖర్చులను కూడా చెల్లించాలని ఆదేశించింది. లుధియానాకు చెందిన ప్రేమ్‌జిత్ సింగ్ దాఖలు చేసిన ఫిర్యాదుపై ఈ తీర్పు వెలువడింది. ప్రేమ్‌జిత్ సింగ్ 2023 ఫిబ్రవరి 28న తన కోసం, తన తండ్రి కోసం హిసార్ నుంచి లుధియానాకు రెండు రైలు టిక్కెట్లు రూ.330 చెల్లించి కొనుగోలు చేశాడు. వ్యక్తిగత కారణాలతో ప్రయాణానికి ఒక రోజు ముందు టిక్కెట్లను రద్దు చేసుకున్నాడు. రద్దు ఛార్జీల కింద రూ.240 మినహాయించిన తర్వాత అతనికి రూ.90 రీఫండ్ రావాల్సి ఉండగా, అతని ఖాతాలో కేవలం రూ.85 మాత్రమే జమైంది.

ఈ విషయంలో రైల్వే హెల్ప్‌లైన్, టిక్కెట్ కౌంటర్ సిబ్బంది, స్టేషన్ అధికారులను సంప్రదించినప్పటికీ స్పష్టమైన సమాధానం లభించలేదు. దీంతో ప్రేమ్‌జిత్ సింగ్ లీగల్ నోటీసు పంపి వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. విచారణలో రైల్వేలు తమకు సంబంధం లేదని, ఆ రూ.5ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీఫండ్ ఫీజుగా మినహాయించిందని వాదించాయి. అయితే కమిషన్ పరిశీలనలో 2017 రైల్వే బోర్డు నోటిఫికేషన్ ప్రకారం,ూూ యంత్రాల ద్వారా రూ.1,000లోపు రీఫండ్‌లపై రూ.5 ఫీజు వసూలు చేయడానికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ విషయాన్ని కౌంటర్ల వద్ద స్పష్టంగా ప్రదర్శించాల్సిన బాధ్యత రైల్వేలదేనని తేలింది. ప్రెసిడెంట్ సంజీవ్ బాత్రా, సభ్యురాలు మోనికా భగత్‌లతో కూడిన ధర్మాసనం, ప్రయాణికుడికి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం సేవల లోపం, అన్యాయ వాణిజ్య పద్ధతిగా పేర్కొంది. దీంతో రూ.5 రీఫండ్‌తో పాటు రూ.10,000 ఖర్చులను 30 రోజుల్లో చెల్లించాలని రైల్వేలను ఆదేశించింది. నిర్ణీత గడువులో చెల్లించకపోతే రోజుకు రూ.200 చొప్పున అదనపు జరిమానా విధించాలని కూడా స్పష్టం చేసింది.

# క్రీడలు

## స్మృతి, షఫాలీ ఊచకోత.. టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా భారీ రికార్డ్.. అదేంటంటే?



భారత ఓపెనర్ల అటాకింగ్ గేమ్ చూస్తుంటే నెదర్లాండ్స్‌కు ఈ మ్యాచ్‌లో భారీ లక్ష్యం తప్పేలా లేదు. పవర్‌ప్లేలోనే ప్రత్యర్థిని మానసికంగా దెబ్బతీసిన టీమిండియా, ఈ గ్రూప్-ూా మ్యాచ్‌లో భారీ విజయాన్ని అందుకొని నెట్ రన్ రేట్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. ఇదే ఫామ్ కొనసాగితే భారత్‌కు ఈ టోర్నీలో తిరుగుండదనే చెప్పాలి.

ఐసీసీ ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 (×జజ ఔశీఎవఅ'ం ఎ20 ఔశీతీశ్రీస జబజూ 2026) గ్రూప్-ూా మ్యాచ్‌లో భారత మహిళల జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేవలం 5.1 ఓవర్లలోనే జట్టు స్కోరును 50 పరుగుల మార్కు దాటించి, ఉమెన్స్ టి20 ప్రపంచకప్‌లో భారత్ తరపున జాయింట్-ఫాస్టెస్ట్ టీమ్ ఫిఫ్టీ రికార్డును సమం చేశారు.

పవర్‌ప్లేలో పరుగుల వరద.. డచ్ బౌలర్లకు చుక్కలు..

టాస్ గెలిచిన నెదర్లాండ్స్ జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకుని బహుశా పెద్ద తప్పే చేసింది. టీమిండియా ఓపెనర్లు స్మృతి మంధాన (రాఎతీఱఱ మీఱఅస్త్రుఱఖ), షఫాలీ వర్మ (రాష్ట్రుఱఖుశ్రీఱ ఎవతీఎుఱ) తొలి ఓవర్ నుంచే డచ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు.

ఐరిస్ జ్విల్లింగ్, ఇసాబెల్ వోనింగ్ వేసిన ఓవర్లలో షఫాలీ, స్మృతి వరుస ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ముఖ్యంగా 5వ ఓవర్ ముగిసేసరికి భారత్ వికెట్ నష్టపోకుండా 48 పరుగులు చేయగా, 6వ ఓవర్ మొదటి బంతికే ఈ జోడి జట్టు హాఫ్ సెంచరీని పూర్తి చేసింది.

ఆరేళ్ల నాటి రికార్డు సమం.. హిస్టరీ రిపీట్స్!

కేవలం 5.1 ఓవర్లలోనే భారత్ 50 పరుగుల మార్కును అందుకోవడం విశేషం. ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌కు ఇదే అత్యంత వేగవంతమైన సంయుక్త (యశీఱఅ-ఖుర్‌వర్) టీమ్ హాఫ్ సెంచరీ. గతంలో 2020 ఎడిషన్‌లో పెర్త్ వేదికగా బంగ్లాదేశ్‌పై టీమిండియా సరిగ్గా 5.1 ఓవర్లలోనే ఈ మైలురాయిని అందుకుంది. ఇప్పుడు మళ్లీ 2026 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్‌పై అదే మ్యాజిక్‌ను రిపీట్ చేస్తూ ఆ రికార్డును సమం చేసింది.

క్రీజులో సెటిలైన ఓపెనర్లు..

ప్రస్తుతం భారత్ 5.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 57 పరుగులు చేసింది. క్రీజులో షఫాలీ వర్మ 15 బంతుల్లో 5 ఫోర్లతో 25 పరుగులు, స్మృతి మంధాన 19 బంతుల్లో 4 ఫోర్లతో 23 పరుగులతో ఆడుతున్నారు. డచ్ బౌలర్ మిర్తే వాన్ డెన్ రాడ్ ఒత్తిడిలో వరుసగా వైడ్లు వేస్తూ భారత స్కోరుకు అదనపు పరుగులు ఇస్తోంది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను చిత్తు చేసిన భారత్, అదే జోష్‌ను ఈ మ్యాచ్‌లోనూ కొనసాగిస్తూ భారీ స్కోరు వైపు దూసుకెళ్తోంది.

భారత ఓపెనర్ల అటాకింగ్ గేమ్ చూస్తుంటే నెదర్లాండ్స్‌కు ఈ మ్యాచ్‌లో భారీ లక్ష్యం తప్పేలా లేదు. పవర్‌ప్లేలోనే ప్రత్యర్థిని మానసికంగా దెబ్బతీసిన టీమిండియా, ఈ గ్రూప్-ూా మ్యాచ్‌లో భారీ విజయాన్ని అందుకొని నెట్ రన్ రేట్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. ఇదే ఫామ్ కొనసాగితే భారత్‌కు ఈ టోర్నీలో తిరుగుండదనే చెప్పాలి.

## 2027 వరల్డ్ కప్ రేస్ నుంచి హార్దిక్‌తోపాటు తెలుగోడు ఔట్.. రంగంలోకి ముగ్గుర్ని దింపిన గంభీర్..?



ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న వన్డే సిరీస్‌లో స్టార్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి గాయాల పాలు కావడం టీమిండియాను తీవ్ర ఆందోళనలో పడేసింది. ఈ నేపథ్యంలో, 2027 వన్డే వరల్డ్ కప్ టోర్నీని దృష్టిలో ఉంచుకుని మేనేజ్‌మెంట్ ప్రత్యామ్నాయాలపై ఫోకస్ పెట్టింది. హార్దిక్, నితీష్‌లకు బ్యాకప్‌గా జట్టులోకి రాగల ఆ ముగ్గురు అద్భుతమైన ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్ ముందే హార్దిక్ పాండ్యా కాలి మడమ గాయంతో (శ్రీవస్త్ర ంజూఱ్ఖుఱఅ) దూరమవగా, ధర్మశాలలో జరిగిన తొలి మ్యాచ్ తర్వాత తెలుగు తేజం నితీష్ రెడ్డి కూడా క్వాడ్ ఇంజూరీ (నఖుఎ ఱఅయిబతీఎ) కారణంగా పక్కన కూర్చోవాల్సి వచ్చింది. భారత జట్టులో మ్యాచ్ విన్నర్లుగా మారిన ఈ ఇద్దరు కీలక సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కెరీర్ తరచూ గాయాల బారిన పడటం సెలక్టర్ల నిద్ర చెడగొడుతోంది. 2027 వన్డే వరల్డ్ కప్ ఆఫ్రికా ఖండంలో జరగనుంది. అక్కడి పిచ్‌లు ఫాస్ట్ బౌలింగ్‌కు ఎక్కువగా సహకరిస్తాయి కాబట్టి, జట్టులో నాణ్యమైన పేస్ ఆల్‌రౌండర్లు ఉండటం అత్యంత కీలకం. అందుకే హార్దిక్, నితీష్ జోడీకి ప్రత్యామ్నాయంగా ముగ్గురు యువ ఆటగాళ్లను సిద్ధం చేయాల్సిన సమయం వచ్చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్ ముందే హార్దిక్ పాండ్యా కాలి మడమ గాయంతో (శ్రీవస్త్ర ంజూఱ్ఖుఱఅ) దూరమవగా, ధర్మశాలలో జరిగిన తొలి మ్యాచ్ తర్వాత తెలుగు తేజం నితీష్ రెడ్డి కూడా క్వాడ్ ఇంజూరీ (నఖుఎ ఱఅయిబతీఎ) కారణంగా పక్కన కూర్చోవాల్సి వచ్చింది. భారత జట్టులో మ్యాచ్ విన్నర్లుగా మారిన ఈ ఇద్దరు కీలక సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కెరీర్ తరచూ గాయాల బారిన పడటం సెలక్టర్ల నిద్ర చెడగొడుతోంది. 2027 వన్డే వరల్డ్ కప్ ఆఫ్రికా ఖండంలో జరగనుంది. అక్కడి పిచ్‌లు ఫాస్ట్ బౌలింగ్‌కు ఎక్కువగా సహకరిస్తాయి కాబట్టి, జట్టులో నాణ్యమైన పేస్ ఆల్‌రౌండర్లు ఉండటం అత్యంత కీలకం. అందుకే హార్దిక్, నితీష్ జోడీకి ప్రత్యామ్నాయంగా ముగ్గురు యువ ఆటగాళ్లను సిద్ధం చేయాల్సిన సమయం వచ్చేసింది.

1. సూర్యాంశ్ శెడ్గే ఉ భవిష్యత్తు ఆశాకిరణం: ముంబైకి చెందిన సూర్యాంశ్ శెడ్గే ప్రస్తుతం ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 175.56 స్ట్రైక్ రేట్‌తో 158 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ సిక్సర్లు బాదడమే కాకుండా, మీడియం పేస్ బౌలింగ్‌తో వికెట్లు తీయగలగడం ఇతని ప్రత్యేకత. ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతోన్న ట్రై-నేషన్ సిరీస్‌లో ఇండియా-ఏ తరపున సూర్యాంశ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కష్ట కాలంలో జట్టును ఆదుకుంటూ 48.33 సగటుతో 145 పరుగులు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 13 మ్యాచ్‌ల్లో 249 పరుగులు, 10 వికెట్లు తీసిన ఈ యువ క్రికెటర్.. హార్దిక్ పాండ్యాకు పక్కా రీప్లేస్‌మెంట్‌గా మారే అన్ని అర్హతలూ కలిగి ఉన్నాడు.

1. సూర్యాంశ్ శెడ్గే (రాబతీఎఖుఅంష్ట్ర రాష్ట్రవఎస్త్రవ) ఉ భవిష్యత్తు ఆశాకిరణం: ముంబైకి చెందిన సూర్యాంశ్ శెడ్గే ప్రస్తుతం ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 175.56 స్ట్రైక్ రేట్‌తో 158 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ సిక్సర్లు బాదడమే కాకుండా, మీడియం పేస్ బౌలింగ్‌తో వికెట్లు తీయగలగడం ఇతని ప్రత్యేకత. ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతోన్న ట్రై-నేషన్ సిరీస్‌లో ఇండియా-ఏ తరపున సూర్యాంశ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కష్ట కాలంలో జట్టును ఆదుకుంటూ 48.33 సగటుతో 145 పరుగులు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 13 మ్యాచ్‌ల్లో 249 పరుగులు, 10 వికెట్లు తీసిన ఈ యువ క్రికెటర్.. హార్దిక్ పాండ్యాకు పక్కా రీప్లేస్‌మెంట్‌గా మారే అన్ని అర్హతలూ కలిగి ఉన్నాడు.

2. అర్షద్ ఖాన్ (ఎడమచేతి వాటం అస్త్రం: సెలక్టర్ల రేసులో ఉన్న మరో ఆసక్తికరమైన పేరు అర్షద్ ఖాన్. గుజరాత్ టైటాన్స్ తరపున ఐపీఎల్‌లో మెరిసిన ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్, కొత్త బంతితో స్వింగ్ చేయడంలో సిద్ధహస్తుడు. అంతేకాదు, బ్యాటింగ్‌లోనూ సుదీర్ఘమైన సిక్సర్లు కొట్టగల సామర్థ్యం ఇతనికి ఉంది. ఐపీఎల్ 2026 లో గుజరాత్ తరపున 209.09 స్ట్రైక్ రేట్‌తో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటమే కాకుండా 6 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుత శ్రీలంక ట్రై-సిరీస్‌లోనూ 3 ఇన్నింగ్స్‌ల్లో 4 వికెట్లు తీసి మంచి ఎకానమీతో రాణిస్తున్నాడు. టీమిండియా లోయర్ ఆర్డర్‌లో ఒక లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ కమ్ బౌలర్ కావాలనుకుంటే అర్షద్ ఖాన్ బెస్ట్ ఛాయిస్ అవుతాడు. 3. శార్దూల్ ఠాకూర్ అనుభవజ్ఞుడైన 'లార్డ్': జట్టు మేనేజ్‌మెంట్ ఎలాంటి రిస్క్ తీసుకోకుండా, నమ్మకమైన సీనియర్ ఆటగాడి వైపు మొగ్గు చూపాలనుకుంటే శార్దూల్ ఠాకూర్ మళ్లీ రేసులోకి వస్తాడు. 'పాల్ఘర్ ఎక్స్‌ప్రెస్' గా పిలవబడే శార్దూల్.. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట. భారత్ తరపున ఇప్పటికే 47 వన్డేలు ఆడిన అనుభవం ఇతనికి ఉంది. అందులో 329 పరుగులు చేయడంతో పాటు 33 వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికా లాంటి బౌన్సీ పిచ్‌లపై శార్దూల్ వేసే నకిల్ బాల్స్, వైవిధ్యమైన డెలివరీలు జట్టుకు బాగా ఉపయోగపడతాయి. యువ ఆటగాళ్లు ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్న చోట శార్దూల్ అనుభవం బ్యాకప్‌గా బాగా పనిచేస్తుంది.

# ముంచుకొస్తున్న ముప్పు..



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 9 నుంచి 10 రాష్ట్రాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని, ఆయా రాష్ట్రాల్లోని జిల్లా అధికారులు, వ్యవసాయ సంస్థలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల కోసం ముందస్తు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేయటం, పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచటం, రైతులకు శాస్త్రీయ సలహాలు అందేలా చూడటంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో ముందస్తు అత్యవసర ప్రణాళికల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

రైతుల్లో భయాందోళనలు కలిగించొద్దు.. దారి చూపండి

రాష్ట్ర వ్యవసాయ శాఖలు, జిల్లా అధికారులు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, విస్తరణ సంస్థలు సన్నిహితంగా సమన్వయం చేసుకుని, జిల్లా స్థాయిలో సంయుక్త సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రైతుల్లో భయాందోళనలు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యం కాదని, వారికి కచ్చితమైన, శాస్త్రీయ ఆధారిత సలహాలు అందేలా చూడటమే ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. రైతులకు భయపెట్టే సందేశాలు కాకుండా విశ్వసనీయమైన సమాచారం ఇవ్వాలని, అలాగే ఆ సమాచార ప్రసారం శాస్త్రీయ విశ్లేషణపై ఆధారపడి ఉండాలని ఆయన అన్నారు. ప్రతి సున్నితమైన జిల్లాకు నీటి సంరక్షణ, నేల తేమ నిర్వహణ, అంతర పంటలు, ప్రత్యామ్నాయ పంటల సరళిపై దృష్టి సారించేలా ప్రత్యేక వ్యూహాలను రూపొందించాలని అన్నారు.

పత్తి, పప్పుధాన్యాల సాగుపై దృష్టి పెట్టండి

ఈ సమీక్షా సమావేశంలో ఖరీఫ్ సీజన్ కోసం పంటల వారీ లక్ష్యాలు, విత్తనాలు వేసే పురోగతి, రాష్ట్రాల వారీ సన్నద్ధతను కూడా అంచనా వేశారు. ఈ ఏడాది పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని, ఉత్పత్తిని పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మెరుగైన విత్తన ఎంపిక, మల్చింగ్ పద్ధతులు, తేమ పరిరక్షణ చర్యల ద్వారా పత్తి ఉత్పాదకతను మెరుగుపరచాలని ప్రభుత్వం నొక్కి చెప్పింది. పప్పుధాన్యాల దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడానికి, మెరుగైన విత్తనాల లభ్యత, పంట మార్పిడి, సాంకేతిక మార్గదర్శకత్వం ద్వారా కంది, మినుములు, పెసర వంటి పంటల సాగును విస్తరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా జలాశయాల మట్టాలు, పంట ధరలు, ఎరువుల లభ్యతను సమీక్షించింది. దేశవ్యాప్తంగా తగినంత ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ తెలిపారు. రుతుపవనాల పురోగతి సమయంలో స్థానికంగా కొరత ఏర్పడే అవకాశం ఉన్న మారుమూల ప్రాంతాలకు కూడా ఎరువుల ముందస్తు సరఫరా అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

పరిశోధనలు ల్యాబ్‌లకే పరిమితం చేయొద్దు.. రైతులకు చేరాలి

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐసీఏఆర్ సంస్థలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, రాష్ట్ర వ్యవసాయ శాఖల మధ్య మరింత బలమైన సమన్వయం అవసరమని అన్నారు. వ్యవసాయ పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా సకాలంలో నేరుగా క్షేత్రస్థాయిలోని రైతులకు చేరాలని ఆయన అన్నారు. విజయవంతమైన, సురక్షితమైన ఖరీఫ్ సీజన్‌ను నిర్ధారించడానికి నిరంతర పర్యవేక్షణ, క్రమమైన సమీక్ష, రైతుల నుండి స్థిరమైన అభిప్రాయ సేకరణ జరగాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.

ఎన్ నినో అంటే ఏమిటి?

భూమధ్యరేఖ వెంబడి దక్షిణ అమెరికా ఖండం పశ్చిమతీరం వైపు పెరూ, ఈక్వెడార్ దేశాల సమీపంలో పసిఫిక్ మహా సముద్రజలాలు విస్తరించి ఉంటాయి. ఈ జలాలు అతిగా వేడెక్కితే, సముద్రగాలులు పశ్చిమానికి బదులు తూర్పునకు పయనిస్తాయి. దీంతో భారత్ వంటి ఆసియా దేశాల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉంటుంది. ఈ దృగ్విషయాన్నే ఎల్‌నినో అంటారు. దీనివల్ల వర్షపాత చక్రం తలకిందులవుతుంది.

ఎన్ నినో ఎలా ఏర్పడుతుంది?

సముద్రపు ఉష్ణోగ్రతలు 0.5 డిగ్రీల సెల్సియస్ వరకూ పెరుగడం సాధారణంగా జరిగేదే. అయితే ఈ ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా పెరిగితే అది ఎల్‌నినోకు దారితీస్తుంది. ఫలితంగా భారత్ సహా పశ్చిమాసియా దేశాల్లో అనావృష్టి తాండవిస్తుంది. 2026 ఏప్రిల్‌లో పసిఫిక్ మహా సముద్రపు ఉపరితల జలాలు అత్యధిక ఉష్ణోగ్రత స్థాయికి చేరాయి. ఇది గతంలోని బెంచ్ మార్క్ (0.5 డిగ్రీల సెల్సియస్) కన్నా 1.43 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదైనట్టు తెలిసింది. ఈ ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతూ జూలై చివరినాటికి ఈ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల సెల్సియస్‌కు చేరవచ్చని నేషనల్ ఎన్‌వోఏఏ చెబుతుంది. అంటే ఈ పరిణామం సూపర్ ఎల్‌నినోకు దారితీస్తుంది.

ఎన్నేళ్లకొకసారి ఎన్ నినో సంభవిస్తుంది?

ఎన్ నినో సాధారణంగా ప్రతి 2 నుండి 7 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తుంది. ఇది ఒక నిర్దిష్టమైన క్రమపద్ధతిలో జరగదు. దీని ప్రభావాలు సాధారణంగా 9 నుండి 12 నెలల పాటు కొనసాగుతాయి, కానీ కొన్నిసార్లు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల పాటు కూడా ఉండవచ్చు.

ఎన్ నినోతో నిత్యవసర ధరలు ఎందుకు పెరుగుతాయి?

ఎల్‌నినో కారణంగా ప్రపంచ దేశాల్లో కరువు విలయ తాండవం చేస్తుంది. భారత్ వంటి ఆసియా దేశాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతుంది. ఫలితంగా కరువు పరిస్థితులు వస్తాయి. తీరప్రాంత దేశాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తాయి. ఎండలు మండిపోతాయి. పంటల సాగు తగ్గి నిత్యవసరాల ధరలు ఆకాశానికి ఎగబాకుతాయి. 1876-78 మధ్య పసిఫిక్ మహా సముద్ర జలాల ఉష్ణోగ్రతలు 3.5 డిగ్రీల సెల్సియస్‌ను దాటినప్పుడు దక్షణాదిలో కరువు విలయతాండవం చేసింది.

## కప్పతల్లికి నీళ్లు పోస్తే నిజంగానే వర్షాలు కురుస్తాయా?

## తెలంగాణలో ఇంకా కొనసాగుతున్న అరుదైన ఆచారం!





రాజన్న సిరిసిల్ల జిల్లా కందికట్కూరు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ చిన్నారులు సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించారు. కప్పకు నీళ్లు పోస్తూ జానపద గీతాలు ఆలపించిన పిల్లలు గ్రామస్థులను ఆకట్టుకోగా, వరుణదేవుడిని ప్రసన్నం చేసుకునే ఈ పురాతన ఆచారం మరోసారి గ్రామీణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పింది.

కప్పతల్లికి నీళ్లు పోస్తే నిజంగానే వర్షాలు కురుస్తాయా?

తెలంగాణలో ఇంకా కొనసాగుతున్న అరుదైన ఆచారం!ఆధునిక యుగంలో ఎన్నో సాంకేతిక మార్పులు వచ్చినా, పల్లెల్లో తరతరాలుగా వస్తున్న జానపద సంప్రదాయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామం మరోసారి చాటిచెప్పింది. వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతుల పంటలు పండాలని కోరుకుంటూ గ్రామంలోని చిన్నారులు సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించి గ్రామస్థులను ఆకట్టుకున్నారు.తొలకరి వర్షాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో గ్రామంలోని చిన్నారులు ఒక రోకలి కర్రకు వేపకొమ్మలు చుట్టి, దానికి కప్పను కట్టి గ్రామ వీధులన్నీ తిరుగుతూ ప్రత్యేక జానపద గీతాలు పాడారు. చిన్నారుల ఆటలో పాల్గొని సంప్రదాయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఇంటి ముందు కప్పతల్లిని తీసుకెళ్లగా, మహిళలు బిందెలతో నీళ్లు పోసి వరుణదేవుడిని ప్రార్థించారు.వాన దేవుడో.. వాన దేవుడో.. కప్పతల్లికి నీళ్లు పోస్తే కరుణించి వర్షాలు కురిపించు అంటూ చిన్నారులు ఆలపించిన జానపద గీతాలు గ్రామమంతా మార్మోగాయి. ఈ సందర్భంగా ఇంటి యజమానులు పిల్లలకు బియ్యం, ధాన్యం, నగదు రూపంలో కానుకలు అందించారు. అనంతరం సేకరించిన వాటితో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.